# తెలంగాణ కానుక

www.telanganakanuka.com | RNI NO:TELTEL/2023/85625 | తెలుగు దినపత్రిక

హైదరాబాద్ | శనివారం | 10-01-2026 | సంపుటి : 4 | సంచిక: 06 | పేజీలు: 8 | వెల: రూ.4


## కాంగ్రెస్ గెలిస్తేనే అభివృద్ధి సాధ్యం

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**ఖమ్మం, జనవరి, 09, తెలంగాణ కానుక:** పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతుదారులను దీవించినట్లే.. పురపాలక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఆశీర్వదించాలని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ

మిగతా 2వ పేజీలో

### రేపటి భవిష్యత్ నగరమే..

# హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ

- 2047 లక్ష్యంగా 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ
- క్యూర్-ఫ్యూర్-రేర్‌తో డెవలప్‌మెంట్ మోడల్
- కృష్ణా జలాలపై ఏపీతో చర్చలకే ప్రాధాన్యం
- గ్లోబల్ ఫ్యూచర్ సిటిగా హైదరాబాద్



**హైదరాబాద్, జనవరి, 09, తెలంగాణ కానుక:** హైదరాబాద్ నగరం నేడు ప్రపంచ స్థాయి నగరాలతో పోటీ పడుతోందంటే అది గత మూడు దశాబ్దాల (1995-2025) నిరంతర శ్రమ ఫలితమేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. జర్మన్ టెక్నాలజీతో దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద ఐవీ ఫ్లూయిడ్స్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేసిన సుజెన్ మెడికేర్ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌లో భాగంగా ఇటువంటి తయారీ యూనిట్లు రావడం రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం క్యూర్, ప్యూర్, రేర్ అనే మూడు విభాగాలుగా అభివృద్ధి ప్రణాళికను రూపొందిం

వివరాలు 2వ పేజీలో



# వివాదాలు కాదు.. పరిష్కారాలు ముఖ్యం

- ఉమ్మడి రాష్ట్రంలోప్రాజెక్టులకు అడ్డంపడకండి
- జలవివాదాలతో రాజకీయ ప్రయోజనం కోరుకోం
- మన సమస్యలను మనమే కలిసి పరిష్కరించుకుందాం
- ఏపీ సీఎం చంద్రబాబుకు తెలంగాణ సీఎం రేవంత్ సూచన
- కృష్ణా జలాలపై ఏపీతో చర్చలకే ప్రాధాన్యం
- రంగారెడ్డి జిల్లా రావిర్యాలలో సుజెన్ మెడికేర్ ప్రారంభోత్సవం



**హైదరాబాద్, జనవరి, 09, తెలంగాణ కానుక:** రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వివాదాలు ఉండకూడదనే కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయాలకు అతీతంగా నీళ్ల సమస్యను పరిష్కరించు కోవాలని చెప్పారు. కోర్టుల్లో కాకుండా.. మన సమస్యలను మనమే పరిష్కరించుకుందామని విజ్ఞప్తి చేశారు. లో సీఎం రేవంత్ మాట్లాడుతూ నీళ్ల సమస్యపై స్పందించారు. జల వివాదం విషయంలో రాజకీయ ప్రయోజనం

వివరాలు 3వ పేజీలో

## సైబర్ నేరగాళ్ల బాధితులకు అండ



- సైబర్ మిత్ర పేరుతో ప్రత్యేక విభాగం ఏర్పాటు
- బాధితులు 1930కు ఫోన్ చేయాలన్న కమిషనర్ సజ్జన్నార్

**హైదరాబాద్, జనవరి, 09, తెలంగాణ కానుక:** సైబర్ నేరాల బాధితులకు హైదరాబాద్ పోలీసులు ఎల్లప్పుడు అండగా ఉంటారని నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ స్పష్టం చేశారు. శుక్రవారం నాడు హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ సీసీఎస్ కార్యాలయంలో సైబర్ మిత్ర పేరుతో రూపొందించిన

మిగతా 6వ పేజీలో



## రచ్చకెక్కిన బెంగాల్ రాజకీయం

- ఈడి చర్యలపై మమతా నిరసన ప్రదర్శన
- మమతా బెనర్జీ తీరుపై మండిపడ్డ బీజేపి
- విచారణకు అడ్డుపడడంపై సుప్రీంలో ఈడి పిటిషన్

వివరాలు 3వ పేజీలో



### టికెట్ రేట్ల పెంపుపై

## హైకోర్టు ఆగ్రహం

**హైదరాబాద్, జనవరి, 09, తెలంగాణ కానుక:** సినిమా టికెట్ రేట్ల పెంపుపై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. పదే పదే టికెట్ రేట్లు ఎందుకు పెంచుతున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోరా అని ఆగ్రహం వ్యక్తం చేసింది. టికెట్ రేట్లు పెంచబోమని సినిమాటోగ్రఫీ మంత్రి కూడా చెప్పారని..

వివరాలు 2వ పేజీలో

### హైదరాబాద్ బస్టాండ్, రైల్వే స్టేషన్స్‌లో

## సంక్రాంతి జోష్..



- సొంతూళ్లు బాటపట్టిన జనం
- బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలో రద్దీ
- 6431 స్పెషల్ బస్సులను నడుపుతోంది టీజీఎస్ఆర్టీసీ.
- సౌత్ సెంట్రల్ రైల్వేస్ 153 సంక్రాంతి స్పెషల్ రైళ్లను నడుపుతున్నట్లు ప్రకటన

**హైదరాబాద్, జనవరి, 09, తెలంగాణ కానుక:** హైదరాబాద్ లో సంక్రాంతి రష్ షురూ అయ్యింది. నేటి నుంచి స్కూళ్లకు సంక్రాంతి సెలవులు ప్రకటించడంతో సొంతూళ్ల బాట పట్టారు భాగ్యనగర వాసులు. ఈ క్రమంలో సిటీలోని ప్రధాన బస్టాండ్లు రైల్వే స్టేషన్లు రద్దీగా

వివరాలు 3వ పేజీలో



## ఆపరేషన్ కగార్‌తో మావోయిస్టులకు ఎదురు దెబ్బలు

### పోలీస్ అధికారులకు లొంగిపోయిన మరో 63 మంది

మిగతా 2వ పేజీలో

# ఫ్యామిలీ పాలిటిక్స్

**రాజకీయ కుటుంబాల్లో గొడవలకు కారణమేంటి..? ఉత్తరాది, దక్షిణాది ఎక్కడైనా ఇదే తీరా..?**

- రాజకీయ కుటుంబాల్లో గొడవలు ఎందుకు వస్తున్నాయి..?
- ప్రాంతీయ పార్టీల్లోనే ఎక్కువగా చిచ్చు రేగుతోందా..?
- అధికార దాహం కుటుంబాన్ని డామినేట్ చేస్తోందా..?
- ఎవరి స్వార్థం వారు చూసుకుంటున్నారా..?
- ఉత్తరాది, దక్షిణాది ఎక్కడైనా ఇదే తీరా..?



**హైదరాబాద్, జనవరి, 09, తెలంగాణ కానుక:** తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ కుటుంబాల్లో చిచ్చు రేగుతోంది. బీఆర్ఎస్‌లో రగిలిన కుంపటి తాజా ఉదాహరణ . అంతకుముందు కూడా ఉమ్మడి ఏపీ కాలం నుంచీ ప్రాంతీయ పార్టీల్లో కుటుంబ కలహాలు తప్పటం లేదు. ఏ స్థాయి నేతకైనా.. ఇంటిపోరు తప్పదనే సత్యం.. ఎప్పటికప్పుడు నిరూపిత మౌతూనే ఉంది. ఇక్కడ కవిత బీఆర్ఎస్‌పై చేసిన ఆరోపణలు అంత తేలికగా తీసుకునేవి కాదు. ప్రత్యర్థులు కూడా చేయలేని స్థాయిలో సొంత పార్టీపై కవిత విమర్శల వర్షం కురిపించారు.

మిగతా 3వ పేజీలో

### యూనివర్సిటీ

## భూముల జోలికి రావద్దు

- ఢిల్లీ దాకా వచ్చి మనూ విద్యార్థులతో కలిసి పోరాడుతాం
- నిరుద్యోగులపై లాఠీచార్జిని తీవ్రంగా ఖండించిన కేటీఆర్
- మీరు చెబుతున్న మొహబ్బత్ కీ దుకాణ్ ఇదేనా..
- రాహుల్ గాంధీపై కేటీఆర్ ధ్వజం



**హైదరాబాద్, జనవరి, 09, తెలంగాణ కానుక:** యూనివర్సిటీ భూములపై కాంగ్రెస్ ప్రభుత్వ వ్యవహారాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్

వివరాలు 2వ పేజీలో

### వ్యవసాయ వర్సిటీలో

### అగ్రికల్చర్ బీఎస్సీ ప్రశ్నపత్రాల లీకేజీ

## 35 మంది అభ్యర్థుల డిస్మిస్

### ఒక ఉన్నతాధికారి సహా నలుగురు సిబ్బందిని సస్పెండ్

**హైదరాబాద్, జనవరి, 09, తెలంగాణ కానుక:** ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీలో భారీ కుంభకోణం వెలుగులోకి వచ్చింది. గత కొంతకాలంగా సాగుతున్న ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారంపై వర్సిటీ

మిగతా 3వ పేజీలో

## ప్రతి స్కూళ్లో 100 మంది పిల్లలకు ఒక సైకాలజిస్ట్

### కులం,మతం పేరుతో వేధిస్తే కఠిన చర్యలు



వివరాలు 3వ పేజీలో

# ప్రాజెక్టుల్లో మునిగిపోతున్న నిర్వాసిత జీవితాలు

పోలవరం కావచ్చు...మల్లన్న సాగర్ కావచ్చు లేదా కొండపోచమ్మ సాగర్ కావచ్చు లేదా..గతంలో గంగవరం పోర్టు కావచ్చు..ప్రాజెక్టులు ఏవైనా త్యాగం ప్రజలది, భోగం కార్పోరేట్లది అవుతోంది. వేలకోట్లు పెట్టి ప్రభుత్వాలు కట్టించే ప్రాజెక్టులు సైతం కార్పోరేట్లకు ధారదత్తం చేస్తున్నారు. భూముల సేరణ, ఇళ్లను సేకరించడం తరవాత వారికి కబుర్లు చెప్పడం ఆ తరవాత వారి త్యాగాలను మరచిపోతున్నారు. గంగవరం పోర్టు కోసం త్యాగం చేసిన మత్స్యకారులు రోడ్డున పడ్డారు. పోర్టును పొందిన ఆదానీ ఒడ్డున పడ్డారు. ఇలా ఏ ప్రాజెక్టు తీసుకున్నా ఇదే చరిత్ర కనిపిస్తుంది. ఘనత వహించిన తెలంగాణ వల్లభుడు కెసిఆర్ హయాంలో మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్‌లకు భూములు ఇచ్చి, ఊర్లను త్యాగం చేసిన వారు ఆగమయ్యారు. కెసిఆర్, ఆయన అనుయాయులు పొలాలు మాత్రం పచ్చగా తడుస్తున్నాయి. తాజాగా అమరావతి రాజధాని కోసం లక్ష ఎకరాలు సేకరిస్తున్నారు. అయినా పాలకలు భూదాహం తీరడం లేదు. అమరావతిలో భూమి తీసుకున్న రైతులకు అరకొరగానే పరిహారం అందించారు. ప్లాట్లను సక్రమంగా అందించలేదు. బహిరంగంగా వారిపై ప్రశంసలు కురిపించడం తప్పవారికి లబ్ది చేకూర్చడం లేదు. ఇంకా ప్లాట్ల కోసం అక్కడి రైతులు పాట్లు పడుతూనే ఉన్నారు. తాజాగా రెండోదఫా భూసేకరణ మొదలయ్యింది. ఈ అభివృద్ధి ఏ ప్రజల కోసమన్నది పాలకులు ఆలోచన చేయాలి. ప్రజలను ముంచి చేసే పనులు మంచి ఎలా అవుతాయి. పోలవరం సంగతి చూస్తే అక్కడి నిర్వాసితులు దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు. అయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారిని పట్టించుకున్న పాపాన పోవడం లేదు. ఇలా దేశవ్యాప్తంగానే కాదు... తెలుగు రాష్ట్రాల్లో ఘనత వహించిన పాలకులు రైతులను నట్టేట ముంచుతున్నారు. పోలవరంలో సర్వస్వం కోల్పోతున్న నిర్వాసితులకు న్యాయమైన పరిహారం, పునరావాసం లభించని దుస్థితి ఇప్పటికీ కొనసాగడం అత్యంత విచారకరం.ప్రాజెక్టు పూర్తయి అన్ని ప్రాంతాలకు నీరు అందించడం మునక ప్రాంతంలో 1.20 లక్షల కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారమైతేనే సాధ్యమవుతుంది. నిర్వాసితులకు భూమికి భూమిగానీ, ఇల్లు కట్టించడంగానీ, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలుగానీ జరగలేదు. కట్టించిన కాలనీల్లో వర్షం వస్తే ఇళ్లు కారుతున్నాయి. శ్మశానాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రార్థనా స్థలాల వంటివేవీ లేవు. 1986లో ఒకసారి, 2022లో మరోసారి వచ్చిన వరద ప్రభావ ప్రాంతాలను పరిశీలిస్తే మునక ప్రాంతంలో జరిగిన కాంటూరు సర్వే, తరువాత చేపట్టిన లైడార్ సర్వే ఏదీ వాస్తవాలను వెల్లడించడం లేదని రుజువైంది. తాజాగా నిర్వాసితుల బ్యాంకు ఎకౌంట్లలో జమచేస్తున్న పరిహారం, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ 2017కు ముందు అంచనాల ప్రకారం నిర్ణయించినవి కావడం గమనార్హం. 2017 తర్వాత డ్యామ్ అంచనాలు రెండుసార్లు సవరించారు కానీ నిర్వాసితులకు మాత్రం పాత ప్యాకేజిలే! పెళ్లయిన యువతులకు పునరావాస ప్యాకేజీ ఇవ్వడం లేదు. పురుషులతో సమానంగా స్త్రీలకు కూడా ప్యాకేజీ అమలు చేయాలి కదా! నాటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ రూ.10 లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటించినా అది అమలుకు నోచుకోలేదు. ఈ ప్రభుత్వం అయినా ప్యాకేజీ తాజా ధరలకు అనుగుణంగా సవరించి పెంచి ఇస్తుందేమోనని నిర్వాసితులు ఆశిస్తున్నారు. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు వాటి ఊసే ఎత్తుకోలేదు. పర్యటనలో డ్యామ్ నిర్మాణ పనులను ఆమూలాగ్రం పరిశీలించిన ఆయన ముంపు ప్రాంతాలను, పునరావాస కాలనీలను కూడా సందర్శిస్తే బాగుండేది. అక్కడి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటే వాటిని సత్వరం పరిష్కరించడానికి, అనేక అవకతవకలను, సర్వేలో జరిగిన పొరపాట్లను సరిదిద్దడానికి అవకాశం వుండేదని ప్రాజెక్టు బాధితుల భావన. వచ్చే సంవత్సరం జరిగే గోదావరి పుష్కరాల్లోగా అంటే మార్చి నెలకల్లా పోలవరం ప్రాజెక్టు జాతికి అంకితం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్వాసితులకు న్యాయం చేయడానికి కృషి చేయడం లేదు. తీయని మాటలు తప్ప చిత్తశుద్ధ ఇకానరావడం లేదు. జలయజ్ఞంలో పోలవరం ప్రాజెక్టు ప్రతిపాదించినపుడు ఒకటే దశ. కానీ రాష్ట్ర విభజన చట్టం దాన్ని జాతీయ ప్రాజెక్టుగా పేర్కొనడంతో నిర్మాణ బాధ్యత కేంద్రానిదయ్యింది. నరేంద్రమోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం మొదటంతా కేవలం ఇరిగేషన్ కాంపొనెంట్ మాత్రమే బాధ్యతని, అంటే డ్యాం, ప్రధాన కాలువల నిర్మాణమేనని బుకాయించి, పునరావాస పునర్నిర్మాణ విషయాన్ని దాటవేస్తూ వచ్చింది. ఆ తరువాత ప్రాజెక్టును రెండు దశలుగా మార్పించింది. డ్యాం 41.15 మీటర్ల ఎత్తు వరకు మొదటి దశగానూ, పూర్తి రిజర్వాయర్ మట్టం 45.72 మీటర్లు రెండోదశ అన్నారు. రాష్ట్రంలో అధికార పార్టీలు మారినా అప్పుడు, ఇప్పుడూ కేంద్రం కనుసన్నల్లో నడుచుకుంటున్నవే కనుక తలాడించాయి. అయితే, డ్యాం నిర్మాణం విషయంలో మాత్రం ఇది వర్తించదనీ, నిర్మాణం మొత్తం ఒకటిగానే పూర్తవుతుందని అప్పటి, ఇప్పటి ముఖ్యమంత్రులు చెబుతున్నారు. కాబట్టి నిర్వాసితులను పొమ్మనకుండా పొగబెట్టిన చందంగా రిజర్వాయర్‌లో నీరు నింపి వెళ్లగొట్టడానికే ఈ కుట్ర. అందుకనే దశలవారీ కాకుండా పూర్తి ఎత్తు వరకూ ఆర్ ఆండ్ ఆర్ మొదట పూర్తి చేశాకనే ప్రాజెక్టు నిర్మాణం అని నిర్వాసితులు ఘోష పెడుతున్నారు. మొదటి దశకు సంబంధించిన 41.15 మీటర్ల పరిధిలోని నిర్వాసితులకు 2027 జనవరికల్లా పునరావాసం పూర్తి చేయనున్నట్లు బుధవారంనాడు ముఖ్యమంత్రి చెప్పారు. ఆ లెక్కలు చూసినా మొదటి దశకు సంబంధించిన ఆర్‌అండ్‌ఆర్ అమలు సైతం ఇంకా ఆమడదూరంలో వుందని తేటతెల్లమవుతోంది.డయాఫ్రం వాల్‌ను నాణ్యంగా నిర్మించనందున వరదలకు దెబ్బతిన్నది. విదేశీ నిపుణులు సైతం దీన్ని నిర్ధారించారు కానీ వారిచ్చిన నివేదికను బహిరంగపర్చలేదు. మరమ్మతులకు అదనంగా రూ.900 కోట్లు ఇచ్చారేతప్ప డయాఫ్రం వాల్ దెబ్బతినడానికి కారణమైన కాంట్రాక్టర్లపై ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. నిర్మాణంలో అవకతవకలను సరిచేయడానికి భవిష్యత్‌లో డ్యాం భద్రతకు అవసరమైన చర్యలను పారదర్శకంగా తీసుకోవాలి. కానీ డయాఫ్రం వాల్ దెబ్బతిన్నా కనిపెట్టలేక పోయారని, గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఆరేడు సంవత్సరాలు ఆలస్యం అవుతోందని సిఎం చంద్రబాబు చెప్పారే తప్ప అందుకు కారణమైన కాంట్రాక్టర్, ఆనాటి పనులు సర్టిఫైచేసిన ఉన్నతాధి కారులు, గత ప్రభుత్వంలో ఈ అంశాల్లో నిర్ణయాలు చేసినవారిపై ఎలాంటి చర్యలనూ వెల్లడించలేదు. ఇప్పటికైనా ముందు నిర్వాసితులను ఆదుకోవాలి. దుబారా హెలికాప్టర్ ఖర్చులు తగ్గించుకుని వారికి న్యాయం చేయాలి.




## యూనివర్సిటీ భూముల జోలికి రావద్దు

- ఢిల్లీ దాకా వచ్చి మనూ విద్యార్థులతో కలిసి పోరాడుతాం
- నిరుద్యోగులపై లాఠీచార్జిని తీవ్రంగా ఖండించిన కేటీఆర్
- మీరు చెబుతున్న మొహబ్బత్ కీ దుకాణ్ ఇదేనా..
- రాహుల్ గాంధీపై కేటీఆర్ ధ్వజం

మొదటిపేజీ తరువాత :

కేటీఆర్ ఖండించారు. హైదరాబాద్‌లోని నందినగర్ నివాసంలో కేటీఆర్‌తో మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ (మనూ) విద్యార్థులు సమావేశమయ్యారు. యూనివర్సిటీకి చెందిన 50 ఎకరాల భూమిపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలపై చర్చించారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. ఉర్దూ యూనివర్సిటీని నిర్వీర్యం చేసే కుట్రలను విద్యార్థులు వివరించారని తెలిపారు. ఓఆర్‌ఆర్ కోసం మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ గతంలో 32 ఎకరాలు ఇచ్చిందని కేటీఆర్ తెలిపారు. ఖాజాగూడ లింక్ రోడ్డు కోసం మరో 7 ఎకరాల భూమి ఇచ్చారని పేర్కొన్నారు. ఇప్పుడు మళ్లీ 50 ఎకరాల భూమిపై రేవంత్ సర్కార్ కుట్రలు చేస్తుందని ఆరోపించారు. ప్రస్తుతం రాష్ట్రం రియల్ ఎస్టేట్ బ్రోకర్ చేతిలో ఉందని అన్నారు. అగ్రికల్చర్ యూనివర్సిటీ, హెచ్‌సీయూ భూములపై రేవంత్ కుట్రలు చేశారని మండిపడ్డారు. హెచ్‌సీయూలో రూ.10వేల కోట్ల కుంభకోణం జరిగితే కేంద్రం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. యూనివర్సిటీ భూములపై రేవంత్ సర్కార్ విరుచుకుపడుతుందని కేటీఆర్ విమర్శించారు. రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకుని రాహుల్ గాంధీ చేస్తున్నది ఇదేనా అని ప్రశ్నించారు. మైనార్టీలపై ప్రేమ అంటే ఇదేనా అని నిలదీశారు.

## టికెట్ రేట్ల పెంపుపై హైకోర్టు ఆగ్రహం



మొదటిపేజీ తరువాత : అయినా టికెట్ల రేట్ల పెంపునకు అనుమతిస్తూ ఎందుకు మెమోలు ఇస్తున్నారని ప్రశ్నించింది. తెలివిగా మెమోలు జారీ చేస్తున్నారంటూ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎన్నిసార్లు చెప్పినా ఎందుకు మీ ఆలోచన మారడం లేదని అసహనం వ్యక్తం చేసింది. ఈ క్రమంలో రాజాసాబ్ మూవీ టికెట్ ధరల పెంపును సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. పిటిషనర్ తరుపున న్యాయవాది విజయ్ గోపాల్ వాదిస్తూ.. నిబంధనలకు విరుద్ధంగా టికెట్ల ధరల పెంపునకు అనుమతిస్తున్నారని అన్నారు. హోంశాఖ కార్యదర్శికి టికెట్ రేట్ల పెంపు మెమో జారీ చేసే అధికారం లేదన్నారు. జిల్లా స్థాయిలో కలెక్టర్లు, హైదరాబాద్?లో సీపీ మాత్రమే టికెట్ల ధరల పెంపు, బెనిఫిట్ షోలకు అనుమతి ఇవ్వాల్సి ఉంటుందన్నారు. మెమో జారీ చేసిన అధికారికి రూ.5లక్షల జరిమానా విధించాలని కోరారు. అలాగే.. సినిమాటోగ్రఫీ మంత్రి గతంలో తనకు తెలీకుండానే టికెట్ రేట్ పెంపు మెమోలు ఇచ్చారన్న స్టేట్మెంట్?ను కోర్ట్ దృష్టికి తీసుకొచ్చారు అడ్వకేట్ విజయ్ గోపాల్. ఈ సందర్భంగా హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. టికెట్ రేట్ల పెంపుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. పదే పదే సినిమా టికెట్ రేట్లు ఎందుకు పెంచుతున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది.

## కాంగ్రెస్ గెలిస్తేనే అభివృద్ధి సాధ్యం

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

మొదటిపేజీ తరువాత : మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కోరారు. పంచాయితీలు, పురపాలికలు బలపడాలంటే అధికార పార్టీ అభ్యర్థులు ఉండాలన్నారు. ఇల్లందు పట్టణంలో నూతన రహదారులు, కాలువల నిర్మాణాలకు శుక్రవారం మంత్రి పొంగులేటి శంకుస్థాపన చేశారు. అనంతరం ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. పట్టణంలోని సింగరేణి పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గంలోని నూతన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకుంటే గ్రామాలు, పట్టణాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి జరుగుతుందన్నారు. పట్టణంలోని ప్రతి వార్డులో పర్యటించి, జీవో 76కు సంబంధించిన క్రమబద్ధీకరణ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే కోరం కనకయ్య, మార్కెట్ కమిటీ ఛైర్మన్ బానోత్ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## రేపటి భవిష్యత్ నగరమే..

# హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ

మొదటిపేజీ తరువాత :

చినట్లు సీఎం తెలిపారు. గ్లోబల్ సమ్మిట్ ద్వారా ఇప్పటికే తెలంగాణ పాలసీ డాక్యుమెంట్‌ను విడుదల చేశామని, 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తెలంగాణను తీర్చిదిద్దడమే తమ అంతిమ లక్ష్యమని ఆయన ప్రకటించారు. ప్రస్తుతం దేశంలో ఉత్పత్తి అవుతున్న బల్క్ డ్రగ్స్‌లో 40 శాతం వాటా తెలంగాణదేనని, ఫార్మా రంగంలో ప్రపంచమే మన వైపు చూసేలా ఎదుగుతున్నామని గర్వంగా చెప్పారు.రాజకీయ వివాదాల కంటే సమస్యల పరిష్కారానికే తాము ప్రాధాన్యత ఇస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. "రాష్ట్రానికి పంచాయితీ కావాలా? నీళ్లు కావాలా? అని అడిగితే నేను నీళ్లే కావాలని కోరుకుంటాను" అని వ్యాఖ్యానిస్తూ, కృష్ణా నది జలాల వివాదంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఈ వేదికగా విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టుల అనుమతులకు అడ్డంకులు సృష్టించవద్దని, అడ్డంకుల వల్ల కేంద్ర నిధులు రాక రాష్ట్రంపై ఆర్థిక భారం పడుతోందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణకు పోర్టు కనెక్టివిటీ రావాలన్నా, నీటి సమస్యలు తీరాలన్నా ఏపీతో పాటు కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర వంటి పొరుగు రాష్ట్రాల సహకారం అవసరమని, అందుకే తాము వివాదాల కంటే సామరస్యపూర్వక చర్చలకే మొగ్గు చూపుతామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా ప్రజల , రైతుల ప్రయోజనాల కోసమే తమ ప్రభుత్వం ఆలోచిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం ద్వారా నిరుద్యోగులకు ఉపాధి కల్పించడమే ధ్యేయంగా ప్రైవేట్ రంగ పెట్టుబడులను ఆహ్వానిస్తున్నట్లు సీఎం తెలిపారు. రాబోయే పదేళ్లలో హైదరాబాద్‌లోని 'ఫ్యూచర్ సిటీ'లో నివసిస్తున్నామని



ప్రతి ఒక్కరూ గర్వంగా చెప్పుకునేలా నగరాన్ని అభివృద్ధి చేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. జర్మనీ, జపాన్, సౌత్ కొరియా వంటి దేశాలతో పోటీ పడుతూ తెలంగాణను గ్లోబల్ డెస్టినేషన్‌గా మార్చడమే తమ సంకల్పమని రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు.ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తెలంగాణను తీర్చిదిద్దడమే తమ అంతిమ లక్ష్యమని ఆయన ప్రకటించారు.

## ఆపరేషన్ కగార్‌తో మావోయిస్టులకు ఎదురు దెబ్బలు

### పోలీస్ అధికారులకు లొంగిపోయిన మరో 63మంది



**రాయ్‌పూర్, జనవరి, 09, తెలంగాణ కానుక** ఆపరేషన్ కగార్‌తో మావోయిస్టులకు వరుసగా ఎదురు దెబ్బలు తగులు తున్నాయి. తాజాగా ఛత్తీస్‌గఢ్ దంతెవాడ జిల్లాలో పోలీస్ ఉన్నతాధికారులు ఎదుట 63 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వారిలో 18 మంది మహిళా మావోయిస్టులు ఉన్నారు. పశ్చిమ బస్తర్ డివిజన్ కమిటీ కార్యదర్శి మోహన్ కడ్తీ.. తన భార్యతో కలిసి పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఈ సందర్భంగా తమ వద్ద ఉన్న ఆయుధాలను పోలీసులకు మావోయిస్టులు అప్పగించారు. లొంగిపోయిన మొత్తం మావోయిస్టులపై రూ. కోటి రివార్డు ఉందని పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన లోన్ వర్రాటు (ఇంటికి తిరిగి రండి) ప్రచారంలో భాగంగా వీరంతా లొంగిపోయి నట్లు పోలీసులు తెలిపారు. మార్చి 31 నాటికి దేశంలో మావోయిస్టులను శాశ్వతంగా నిర్మూలిస్తామని కేంద్ర ప్రకటించింది. అందుకోసం ఆపరేషన్ కగార్‌ను అమలు చేస్తోంది. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో దాదాపుగా మావోయిస్టుల ప్రభావం పూర్తిగా తగ్గిపోయింది. చివరకు ఛత్తీస్‌గఢ్‌లో వారి ప్రభావం కొంత మేర ఉంది. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రంలో పోలీసులు, భద్రతా బలగాలు సంయుక్తంగా మావోయిస్టుల ఎరివేతకు నిరంతరాయంగా కూంబింగ్ నిర్వహిస్తున్నారు. దాంతో వరుస ఎన్‌కౌంటర్లు చోటు చేసుకుని.. వందలాది మంది మావోయిస్టులు మరణించారు. అలాగే వేలాది మంది మావోయిస్టులు ఇప్పటికే ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. ఇలా లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వం గతంలో ప్రకటించిన రివార్డులను అందజేస్తోంది. అదీకాక.. మావోయిస్టులు లొంగిపోయి జన జీవన స్రవంతిలో కలవడం ద్వారా దేశాభివృద్ధిలో భాగం కావాలంటూ ప్రధాని మోదీతోపాటు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఇప్పటికే పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పటికే ప్రభుత్వం చేపట్టిన కూంబింగ్‌లో పలువురు అగ్రనేతలు ఎన్‌కౌంటర్‌కాగా.. కీలక నేతలు ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు.

# ఫ్యామిలీ పాలిటిక్స్



మొదటిపేజీ తరువాత :

ఓ రకంగా కవిత బయటికొచ్చి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రత్యర్థులకు లైన్ క్లియర్ చేస్తున్నారనే ఆరోపణలూ లేకపోలేదు. కానీ ఆమె మాత్రం ఆత్మగౌరవ పంచాయితీ అంటూ కొత్త రాగం అందుకున్నారు. ఆడబిడ్డను అవమానంచడమే కాకుండా.. ఇప్పుడు కూడా లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని కంటతడి పెడుతున్నారు. కేసీఆర్ కుమార్తెగా, తెలంగాణ జాగృతి నాయకురాలిగా తెలంగాణ రాజకీయాల్లో ఉన్న కల్వకుంట్ల కవిత.. గత కొన్ని రోజులుగా సొంత పార్టీపై, పార్టీ నేతలపై చేస్తున్న కామెంట్లు తీవ్ర వివాదాస్పదంగా మారుతున్నాయి. ఏ పార్టీలోనైనా వర్గపోరు కామన్. కానీ ప్రాంతీయ పార్టీల్లో పెత్తనం చేసే కుటుంబ సభ్యుల మధ్య తేడాలొస్తే పార్టీలోనే ప్రకంపనలు అలాఇలా వుండవు. అధికారంలో ఉన్న పదేళ్లల్లో అటు ప్రభుత్వాన్ని,ఇటు పార్టీని అన్ని తానై నడిపించారు కేసీఆర్. ఏ నిర్ణయమైనా ఆయనదే ఫైనల్. దీంతో అధిపత్య పోరుకు నో ఛాన్స్. ఇప్పుడు అలా కాదు..ఓడిపోయాక కేసీఆర్ ఫామ్‌హౌజ్‌కే పరిమితం అయ్యారు. జనంలోకి వచ్చింది..పార్టీ నేతలతో సమావేశమైంది కొన్నిసార్లే. ఫలితంగా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న కేటీఆరే పార్టీని నడిపిస్తున్నారు. జైలు నుంచి వచ్చాక కవిత యాక్టివ్ కావడంతో ఫ్యామిలీ పాలిటిక్స్ ఒక్కసారిగా భగ్గుమన్నాయి. డియర్ డాడీ అంటూ కేసీఆర్‌కు లేఖాస్త్రాన్ని సంధించడరౌఅది లీక్ కావడంతో రచ్చ ముదిరింది. చివరికి ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. తర్వాత ఆమె ఎమ్మెల్సీ పదవికి, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికీ రాజీనామా చేశారు. పార్టీ నుంచి వెళ్తూ వెళ్తూ ఆటంబాంబులాంటి ఆరోపణలు జారవిడిచి, పార్టీని ఇబ్బందుల్లోకి నెట్టారు. కవిత ఎపిసోడ్ కొన్నాళ్ల కిందటి షర్మిల ఎపిసోడ్‌ను తెలుగు ప్రజలకు గుర్తుకుతెస్తోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణం తర్వాత ఆయన కుమారుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి.. కాంగ్రెస్ పార్టీ నుంచి విడిపోయి వైఎస్సార్ కాంగ్రెస్ పేరుతో ఒక పార్టీని స్థాపించారు. ఆ సమయంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వెంట ఆయన సోదరి వైఎస్ షర్మిల ఉన్నారు. అయితే ఆ తర్వాత తన సోదరుడు వైఎస్ జగన్? మోహన్ రెడ్డితో విభేదించి.. వైసీపీ నుంచి బయటికి వచ్చిన వైఎస్ షర్మిల.. వైఎస్ఆర్టీపీ పేరుతో తెలంగాణలో కొత్త పార్టీని స్థాపించారు. 4 వేల కిలోమీటర్లకు పైగా పాదయాత్ర చేసి.. 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముందు సంచలనం సృష్టించారు. ఆ తర్వాత వైఎస్సార్టీపీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేశారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ చీఫ్‌గా వైఎస్ షర్మిల కొనసాగుతున్నారు. ఇంకొంచెం వెనక్కివెళ్తే.. ఉమ్మడి ఏపీలో దివంగత నటుడు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీలో కూడా కుటుంబ కలహాలు చోటుచేసుకున్నాయి. చివరకు అవి ముదిరి ఎన్టీఆర్‌ను పదవీచ్యుతుడ్ని చేశాయి. ఆ తర్వాత పార్టీ ఆయన అల్లుడు చంద్రబాబు చేతుల్లోకి వెళ్లింది. ఎన్టీఆర్‌ను పదవీచ్యుతుడ్ని చేసే క్రమంలో కలిసే ఉన్న అల్లుడు చంద్రబాబు, కుమారుడు హరికృష్ణ మధ్య తర్వాత విభేదాలొచ్చాయి. పార్టీ గీత దాటారన్న కారణంతో ఎన్టీఆర్ కుమారుడు నందమూరి హరికృష్ణను టీడీపీ నుంచి సస్పెండ్ చేశారు. ఎన్టీఆర్ మరణం తర్వాత టీడీపీలో చోటుచేసుకున్న పరిణామాలు.. నారా చంద్రబాబు నాయుడు నాయకత్వాన్ని సవాల్ చేసిన హరికృష్ణ పార్టీ నుంచి బహిష్కరణకు గురయ్యారు.

వ్యవసాయ వర్సిటీలో

## అగ్రికల్చర్ బీఎస్సీ ప్రశ్నపత్రాల లీకేజీ

# 35 మంది అభ్యర్థుల డిస్మిస్

### ఒక ఉన్నతాధికారి సహా నలుగురు సిబ్బందిని సస్పెండ్




మొదటిపేజీ తరువాత :

అధికారులు ఉక్కుపాదం మోపారు. ఈ క్రమంలో ఇన్-సర్వీస్ కోటాలో బీఎస్సీ (అగ్రికల్చర్) చదువుతున్న 35 మంది అభ్యర్థులను డిస్మిస్ చేయడంతో పాటు అక్రమాలకు సహకరించిన నలుగురు సిబ్బందిని సస్పెండ్ చేస్తూ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఇటీవల వైస్ ఛాన్స్లర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య ఇతర అధికారులతో కలిసి జగిత్యాల వ్యవసాయ కళాశాలను సందర్శించారు. అక్కడ రికార్డులను పరిశీలించగా సీసీ ఫుటేజీని తనిఖీ చేయగా సెమిస్టర్ ఫైనల్ పరీక్షల ప్రశ్నపత్రాలు లీక్ అవుతున్నట్లు ప్రాథమికంగా అనుమానం కలిగింది. దీనిపై సమగ్ర విచారణకు ముగ్గురు అధికారులతో కూడిన కమిటీని నియమించగా విచారణలో దిమ్మతిరిగే వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. వ్యవసాయ శాఖలో ఏఈఓలుగా పనిచేస్తూ, ఇన్-సర్వీస్ కోటా కింద వర్సిటీలో మూడవ సంవత్సరం బీఎస్సీ అగ్రికల్చర్ చదువుతున్న సుమారు 35 మంది అభ్యర్థులు ఈ కుట్రకు తెరలేపినట్లు కమిటీ నిర్ధారించింది. వర్సిటీ సిబ్బంది సహకారంతో ప్రశ్నపత్రాలను ముందే సంపాదించారు. వాట్సాప్ గ్రూపుల ద్వారా ఇతర కళాశాలల విద్యార్థులకు ప్రశ్నపత్రాలను చెరవేస్తున్నరు. ఈ వ్యవహారంలో పెద్ద ఎత్తున డబ్బులు చేతులు మారినట్లు అధికారులు గుర్తించారు. ఈ తంతు గత కొన్నేళు ్లగా గుట్టుచప్పుడు కాకుండా జరుగుతోందని కమిటీ నివేదికలో తెలిపింది. ఈ కుంభకోణాన్ని తీవ్రంగా పరిగణించిన రిజిస్ట్రార్, వైస్ ఛాన్సలర్ కఠిన చర్యలకు ఆదేశించారు. లీకేజీకి సహకరించిన ఒక ఉన్నతాధికారితో సహా నలుగురు సిబ్బందిని తక్షణమే సస్పెండ్ చేశారు. అక్రమాలకు పాల్పడిన 35 మంది ఇన్-సర్వీస్ అభ్యర్థుల ప్రవేశాలను రద్దు చేసి, వారిని తిరిగి వ్యవసాయ శాఖకు పంపిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

**ప్రక్షాళనే లక్ష్యం: వీసీ అల్దాస్ జానయ్య** 2014 నుంచి 2024 వరకు వర్సిటీలో పూర్తిస్థాయి అధికారులు లేకపోవడం వల్లే ఇలాంటి అవకతవకలు జరిగాయని వీసీ జనయ్య మండిపడ్డారు. విశ్వవిద్యాలయ ప్రతిష్టను దెబ్బతీసే ఎవరినీ వదిలిపెట్టమని.. అవసరమైతే ఈ కేసును సైబర్ క్రైమ్ విభాగానికి అప్పగిస్తామన్నారు. పరీక్ష విధానంలో ఆధునిక సాంకేతికతను జోడించి సమూల మార్పులు తీసుకొస్తామని ఆయన స్పష్టం చేశారు.

## హైదరాబాద్‌లో

# సంక్రాంతి జోష్..

మొదటిపేజీ తరువాత :

మారాయి. ఎంజిబీఎస్, జేబీఎస్ బస్టాండ్లకు ప్రయాణికుల తాకిడి పెరిగింది. సంక్రాంతి రద్దీని దృష్టిలో ఉంచుకొని.. 6431 స్పెషల్ బస్సులను నడుపుతోంది టీజీఎస్ఆర్టీసీ. సౌత్ సెంట్రల్ రైల్వేస్ కూడా 153 సంక్రాంతి స్పెషల్ రైళ్లను నడుపుతున్నట్లు ప్రకటించింది. ఈ క్రమంలో శుక్రవారం ( జనవరి 9 ) నుంచి 11వ తేదీ వరకు రైళ్ల రిజర్వేషన్లన్నీ ఫుల్ అయినట్లు తెలిపింది రైల్వే శాఖ. సొంతూళ్లకు బయలుదేరిన జనంతో బస్ స్టాండ్లు, సికింద్రాబాద్, కాచిగూడ, నాంపల్లి రైల్వే స్టేషన్లు కిటకిటలాడుతున్నాయి. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది ఎదురవకుండా ప్రత్యేక బస్సుల ద్వారా ఏర్పాట్లు చేసింది టీజీఎస్ఆర్టీసీ. స్పెషల్ బస్సుల్లో 50 శాతం అదనపు ఛార్జీలు వసూలు చేస్తోంది ఆర్టీసీ. ఇక ఇదే అదునుగా మూడు రేట్లు అదనంగా చార్జీలు పెంచారు ప్రవేట్ ట్రావెల్స్ ఆపరేటర్లు. పండగల వేళ భారీగా పెరిగిన ఛార్జీల పై మండిపడుతున్నారు ప్రయాణికులు. ఇదిలా ఉండగా... సంక్రాంతి సందర్భంగా హైదరాబాద్ లో భారీ ట్రాఫిక్ ఏర్పడే అవకాశముందని ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు. ఈ మేరకు నగరవ్యాప్తంగా సమగ్ర ట్రాఫిక్ అడ్వైజరీని గురువారం విడుదల చేశారు. జనవరి 9 నుంచి 13 వరకు ట్రాఫిక్ అధికంగా ఉండనుందని, అలాగే జనవరి 16 నుంచి 19 మధ్య ఏపీతో పాటు తెలంగాణలోని వివిధ జిల్లాల వైపు పెద్దఎత్తున ప్రయాణాలు జరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ముఖ్యంగా కాచిగూడ, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్లు, ఎంజీబీఎస్ -- ఆరాంఘర్ కారిడార్, ఎస్ఆర్‌నగర్ -- లక్డికాపూల్, రేతిబౌలి -- ఆరాంఘర్(అత్తాపూర్ మార్గం), కాచిగూడ -- రామంతపూర్, ఎంజీబీఎస్ -- దిల్‌సుఖ్‌నగర్ ప్రాంతాల్లో బస్సులు, ప్రైవేట్ వాహనాలు, ఆటోలు, పాదచారుల రాకపోకలతో తీవ్ర రద్దీ ఏర్పడే అవకాశముందని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో 90102 03626 ట్రాఫిక్ హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలని జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్(ట్రాఫిక్) డి.జోయెల్ డేవిస్ సూచించారు.

# రచ్చకెక్కిన బెంగాల్ రాజకీయం

- ఇడి చర్యలపై మమతా నిరసన ప్రదర్శన
- మమతా బెనర్జీ తీరుపై మండిపడ్డ బిజెపి
- విచారణకు అడ్డుపడడంపై సుప్రీంలో ఇడి పిటిషన్



**కోల్‌కతా, జనవరి, 09, తెలంగాణ కానుక** ఇండియన్ పొలిటికల్ యాక్షన్ కమిటీ , దాని సహ వ్యవస్థాపకుడు ప్రతీక్ జైన్‌పై ఈడీ దాడుల వ్యవహారం రచ్చకెక్కింది. దీనిపై శుక్రవారం నాడు కేంద్రం, పశ్చిమబెంగాల్ ప్రభుత్వం మధ్య ఘర్షణ మరింత తీవ్రమైంది. అవినీతిలో కూరుకుపోయారంటూ తనపై బీజేపీ చేస్తున్న ఆరోపణలు, ఈడీ చర్యలపై ముఖ్యమంత్రి మమతాబెనర్జీ.. కోల్‌కతా రోడ్లపైకి వచ్చి భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. మరోవైపు ఈడీ సైతం కోల్‌కతా హైకోర్టు విచారణపై సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ప్యాక్‌పై ఈడీ దాడులకు సంబంధించి దాఖలైన పలు పిటిషన్లపై కోల్‌కతా హైకోర్టు జస్టిస్ సువ్ర ఘోష్ విచారణ చేపట్టినప్పటికీ భారీగా జనం హాజరుకావడంతో ఆయన కోర్టు రూమ్‌ను విడిచిపెట్టి వెళ్లిపోయారు. గత వారంరోజులుగా కోర్టుకు సెలవులు ఉండగా.. ఈ అంశంపై వచ్చే బుధవారం నాడు తిరిగి విచారణ చేపట్టనున్నారు. కోల్‌కతా హైకోర్టులో కేసు విచారణ వాయిదా పడటంతో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్‌ను ఈడీ శుక్రవారం నాడు ఆశ్రయించింది. తక్షణ విచారణ కోసం ధర్మాసనం ఏర్పాటు చేయాలని కోరింది. కాగా, హైకోర్టులో శుక్రవారం విచారణ సందర్భంగా ఈడీ తమ వాదన వినిపిస్తూ, ఐప్యాక్ కార్యాలయం, జైన్ నివాసంలో తాము సోదాలు నిర్వహిస్తుండగా అధికారులతో అడ్డగించడం ద్వారా ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆరోపించింది. దీనిపై జైన్, తృణమూల్ కాంగ్రెస్ కౌంటర్ పిటిషన్ దాఖలు చేసింది. తృణమూల్ కాంగ్రెస్ ఎన్నికల వ్యూహానికి సంబంధించిన డాక్యుమెంట్లను సీజ్ చేయాలని ఈడీ ప్రయత్నించిందని ఆ పిటిషన్‌లో ఆరోపించారు.

# ప్రతి స్కూళ్లో 100 మంది పిల్లలకు ఒక సైకాలజిస్ట్

## కులం,మతం పేరుతో వేధిస్తే కఠిన చర్యలు



**హైదరాబాద్, జనవరి, 09, తెలంగాణ కానుక:** ఇకపై స్కూళ్లు, కాలేజీలు, ఇతర విద్యాసంస్థల్లో 'టాపర్స్ బ్యాచ్న.. 'డల్ బ్యాచ్న అంటూ స్టూడెంట్లను వేరు చేసి చూపే పరిస్థితి మారనుంది. మార్కుల ఆధారంగా విద్యార్థులను గ్రేడింగ్ చేసి, వారి మధ్య అంతరాలు సృష్టిస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థల 'సెక్షన్ల దందా'కు సర్కార్ చెక్ పెట్టింది

**వంద మందికొక సైకాలజిస్ట్ ఉండాల్సిందే..**

రాష్ట్రంలోని వంద మంది లేదా అంతకంటే ఎక్కువ విద్యార్థులు ఉన్న ప్రతి స్కూల్, కాలేజీ, హాస్టల్ తప్పనిసరిగా ఒక క్వాలిఫైడ్ కౌన్సిలర్ లేదా సైకాలజిస్ట్ లేదా సోషల్ వర్కర్‌అబను నియమించుకోవాల్సి ఉంది. పిల్లల సంఖ్య తక్కువగా ఉంటే, బయట ఉండే మానసిక వైద్యులతో ఒప్పందం కుదుర్చుకోవాలి. విద్యార్థుల సంఖ్యకు తగినంత మంది కౌన్సిలర్లను నియమించుకోవాలి. పరీక్షల టైమ్‌లో, అకడమిక్ మార్పుల టైమ్‌లో విద్యార్థులకు అండగా ఉండేందుకు చిన్న గ్రూపులకు ప్రత్యేక మెంటార్లను కేటాయించాలని గైడ్‌లైన్స్ లో పేర్కొన్నారు. కులం, మతం పేరుతో వేధించొద్దు.. విద్యాసంస్థల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఈడబ్ల్యూఎస్, ఎల్జీబీటీక్యూ, దివ్యాంగులు, అనాథ పిల్లలపై ఎలాంటి వివక్ష చూపొద్దని ఉత్తర్వుల్లో హెచ్చరించారు. కులం, మతం పేరుతో వివక్ష లేకుండా చూసుకోవాలన్నారు. ర్యాగింగ్, లైంగిక వేధింపులు, కుల వివక్షపై వచ్చే ఫిర్యాదులను తీసుకోవడానికి కమిటీ వేయాలని.. ఎవరైనా కంప్లైంట్ ఇస్తే.. వారిని తిరిగి వేధించకూడదని స్పష్టం చేశారు. మేనేజ్మెంట్ నిర్లక్ష్యం చేస్తే, చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. విద్యార్థులకు కేవలం చదువే కాకుండా స్పోర్ట్స్, ఆర్ట్స్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్ వంటి వాటికి కూడా ప్రాధాన్యం ఇవ్వాలని, ఎగ్జామ్స్ విధానాన్ని ఎప్పటికప్పుడు రివ్యూ చేసుకుని, పిల్లలపై బరువు తగ్గించేలా చూడాలని సూచించారు. కేవలం మార్కులు, ర్యాంకులే జీవితం కాదనే భావన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

# వివాదాలు కాదు.. పరిష్కారాలు ముఖ్యం



మొదటిపేజీ తరువాత :

పొందాలని తమ ప్రభుత్వం ప్రయత్నించడం లేదని స్పష్టం చేశారు. పంచాయితీ కావాలా.. నీళ్లు కావాలా.. అని నన్ను అడిగితే తెలంగాణకు నీళ్లే కావాలని చెబుతా. వివాదాలు కావాలా.. పరిష్కారం కావాలా.. అని అడిగితే పరిష్కారం కావాలని చెబుతా. మన సమస్యలను మనమే సామరస్యంగా పరిష్కరించుకుందాం. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఈ వేదికగా ఓ విజ్ఞప్తి చేస్తున్నా. కృష్ణా నదిపై ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టుల అనుమతులకు అడ్డంకులు పెట్టకండి. ఇలా అడ్డంకులతో కేంద్ర ప్రభుత్వం నిధులు రావడం లేదన్నారు. రాష్ట్రంపై ఆర్థిక భారం పడుతోంది. మేం వివాదాలు కోరుకోవడం లేదు. పరిష్కారం కోరుకుంటున్నాం అని అన్నారు. రాజకీయ ప్రయోజనాలు కాదు.. ప్రజల ప్రయోజనాలు కోసం ఆలోచిస్తున్నాం. తెలంగాణకు పోర్టు కనెక్టివిటీ రావాలంటే పక్క రాష్ట్రం సహకారం ఉండాలి. రెండు రాష్ట్రాలు పరస్పరం సహకరించుకుంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయి. ఏపీ, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు.. ఏ రాష్ట్రమైనా సరే మేం వివాదాలు కోరుకోవడం లేదు. ఈ విషయంలో ఏపీ సర్కారు ఒక్క అడుగు ముందుకు వేస్తే.. తెలంగాణ 10 అడుగులు ముందుకు వేస్తుందని సీఎం హామీ ఇచ్చారు. ఈ మేరకు కృష్ణా నది జల వివాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. నీళ్ల వివాదం ముసుగులో రాజకీయ లబ్ది పొందాలన్న ఆలోచన కాంగ్రెస్ పార్టీకి లేదని, రాజకీయాలకు అతీతంగా సమస్యల పరిష్కారం కోసం అందరూ సహకరించాలని పార్టీలను విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. మన సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకుందామని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఈ వేదికగా ఆంధప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి విజ్ఞప్తి చేస్తూ.. కృష్ణా నదిపై ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టుల అనుమతులకు అడ్డంకులు పెట్టవద్దని కోరారు. అడ్డంకుల వల్ల కేంద్ర ప్రభుత్వ నిధులు రావడం లేదని, రాష్ట్రంపై ఆర్థిక భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తాము వివాదం కోరుకోవడం లేదని.. పరిష్కారమే కోరుకుంటున్నామని స్పష్టం చేశారు. రాజకీయ ప్రయోజనాలు కాదని.. ప్రజలు, రైతుల ప్రయోజనాల కోసమే ఆలోచిస్తున్నామని రేవంత్ రెడ్డి స్పష్టీకరించారు.

CMYK

CMYK

# ఉస్మానియా మెడికల్ కళాశాలలో హెూం -2026 సదస్సు ప్రారంభం

**హైదరాబాద్, జనవరి, 09, తెలంగాణ కానుక:** యువ ఆర్థోపెడిక్ పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్యులు తమ నైపుణ్యాన్ని మరింత మెరుగుపరుచుకునేందుకు హెూమ్ -2026 సదస్సు ఎంతగానో దోహదం చేస్తుందని ఉస్మానియా మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజారావు అన్నారు. శుక్రవారం కోటి మెడికల్ కళాశాల న్యూ అకాడమిక్ బ్లాక్ లో ఉస్మానియా ఆస్పత్రి ఆర్థోపెడిక్ విభాగం హెచ్ ఓ డి, హెూమ్ కన్వీనర్ డాక్టర్ పి ఎల్ శ్రీనివాస్ నేతృత్వంలో నిర్వహించిన మూడు రోజుల సదస్సు ను డాక్టర్ రాజారావు, ఉస్మాని ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ రాకేష్ సహాయి, డాక్టర్ బి. రామకృష్ణ, డాక్టర్ తిమ్మారెడ్డి, డాక్టర్ జి వి ఎస్ మూర్తి, డాక్టర్ రామ్ కిషన్, డాక్టర్. ఏ కృష్ణారెడ్డి లు జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో, డాక్టర్ రాజారావు మాట్లాడుతూ.. పీజీ వైద్యులకు, రోగులకు వైద్య చికిత్సలు అందించడంలో, వారి వ్యాధి నిర్ధారణ పరీక్ష లు, త్వరితగతిన తెలుసుకోవడంతో పాటు, రోగి వెంటనే కోలుకునే విధంగా మెరుగైన చికిత్సలు అందించేందుకు ఈ హెూమ్ సదస్సు ఎంతగానో దోహదం చేస్తుందన్నారు. గత 24 సంవత్సరాలుగా, ఈ హెూమ్ సదస్సు విజయవంతంగా నిర్వహించుకుంటూ ఎంతోమంది యువ పీజీ వైద్యులను వైద్య చికిత్సలు అందించడంలో వారికి పలు అంశాల పైన అవగాహన కల్పించి సమాజంలో దేశానికి అవసరమయ్యే ఉత్తమ వైద్యులుగా తీర్చిదిద్దుతున్నట్లు వారు తెలిపారు. అనంతరం ఉస్మాని ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ రాకే సహాయ, మాట్లాడుతూ ఈ హెూమ్ సదస్సు వచ్చే సంవత్సరం సిల్వర్ జూబ్లీ




వేడుకలను ఘనంగా నిర్వహించుకోబోతుశీడడం తనకు ఎంతగానో ఆనందాన్ని కలిగించిందన్నారు. అనంతరం హెూం కన్వీనర్ డాక్టర్ పి ఎల్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈసారి దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి యువ పీజీ వైద్యులు 400కు పైగా ఈ హెూం సదస్సుకు హాజరవ్వడం సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఈ మూడు రోజులు సదస్సులో వైద్యులకు పలు అంశాల పై సీనియర్, రిటైర్డ్ హెచ్ ఓ డి లు, వైద్య చికిత్స అందించడంలో, సరికొత్త మెలకువలను, నేర్పిస్తారని ఆయన తెలిపారు. ఈసారి సీనియర్ వైద్యులు, గోపీనాథ్ మీనన్, జి సీతారామారావు, ఉదయ్ కుమార్, శివానంద్, నాగ మునింద్రుడు, వంటి వైద్యులు పాల్గొని తమ అనుభవాలను యువ పీజీ వైద్యులకు క్లుప్తంగా వివరిస్తారని డాక్టర్ పి ఎల్ శ్రీనివాస్ తెలిపారు, ఉదయం ప్రారంభమైన ఈ హెూం సదస్సు సాయంత్రం వరకు నిర్విరామంగా కొనసాగింది.

# పౌర సరఫరాల దుకాణాన్ని ప్రారంభించిన కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, జనవరి, 09, తెలంగాణ కానుక:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ డివిజన్ పరిధిలోని డబుల్ రూమ్ ప్రాంతంలో మంజుల ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర జాతీయ పౌర సరఫరాల పతాక దుకాణాన్ని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, పేద ప్రజలకు నాణ్యమైన సన్న బియ్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రతి అర్హ కుటుంబానికి ఆహార భద్రత కార్డు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని తెలిపారు. ప్రజా సంక్షమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ నిరంతరం పనిచేస్తుందని, పేదల అభ్యున్నతే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, ఆలేటి శ్రీనివాస్ రావు, మైసిగారి శ్రీనివాస్, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, దాసరి మహేష్, కొలన్ సత్తి రెడ్డి, బాల బ్రహ్మచారి, శంకర్ ముదిరాజ్, అనిల్, వికాస్, జైపాల్, గోవర్ధన్, బబ్లు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ తో చిర్రా రవీందర్ యాదవ్ భేటీ

- శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పార్టీ బలోపేతంపై సుదీర్ఘ చర్చ
- కేటీఆర్ దృష్టికి అక్రమ కేసుల వేధింపులను తీసుకువెళ్లిన చిర్రా రవీందర్ యాదవ్

**కుత్బుల్లాపూర్, జనవరి, 09, తెలంగాణ కానుక:** భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో శేరిలింగంపల్లి యువ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత చిర్రా రవీందర్ యాదవ్ భేటీ అయ్యారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పార్టీ బలోపేతం, తీసుకోవాల్సిన చర్యలు, పార్టీ విస్తృత కార్యక్రమాలను కేటీఆర్ కి చిర్రా రవీందర్ యాదవ్ వివరించారు. ఈ సందర్భంగా పార్టీకి సంబంధించిన పలు వివరాలను కేటీఆర్ అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలోని పరిస్థితులను



కేటీఆర్ కి చిర్రా రవీందర్ యాదవ్ వివరించారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక భారాస నేతలను అక్రమ కేసులతో వేధిస్తుండటాన్ని కేటీఆర్ దృష్టికి తీసుకువెళ్లారు. అన్యాయంగా కేసులు నమోదు చేయించి పార్టీ కార్యకర్తలను వేధింపులకు గురి చేస్తున్నారని, కాంగ్రెస్ నేతలు చేస్తున్నకుట్రలను వివరించారు. అక్రమ కేసులపై పోరాడేందుకు పార్టీ అండగా ఉంటుందని చిర్రా రవీందర్ యాదవ్ కు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. పార్టీ కార్యకర్తలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోవద్దని సూచించినట్లుగా చిర్రా రవీందర్ యాదవ్ తెలిపారు. అనంతరం పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన చర్యలను కేటీఆర్ దృష్టికి చిర్రా రవీందర్ యాదవ్ తీసుకువెళ్లినట్లుగా స్పష్టం చేశారు. ఈ సందర్భంగా చిర్రా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లో భారాస పార్టీ శేరిలింగంపల్లిలోని అన్ని డివిజన్ లను కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో విజయబావుట ఎగరవేస్తామని చిర్రా రవీందర్ యాదవ్ తెలిపారు.

# పెబ్బేరులోని మాస్టర్ మైండ్స్ స్కూల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు.

**పెబ్బేరు, జనవరి, 09, తెలంగాణ కానుక:** పెబ్బేరు మున్సిపాలిటీలోని మాస్టర్ మైండ్స్ హై స్కూల్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఈ వేడుకలను పాఠశాల కరస్పాండెంట్ శ్రీమతి లావణ్య రంగారెడ్డి ప్రారంభించి భోగి,మకర సంక్రాంతి మరియు కనుమల యొక్క విశిష్టతను వివరించడం జరిగినది .



ఇందులో భాగంగా పాఠశాల విద్యార్థులకు ముగ్గుల పోటీలను ప్రారంభించారు. విద్యార్థులందరూ రకరకాల రంగులతో అలంకరించిన హరిదాసు ముగ్గులు, గాలిపటాల ముగ్గులు, గొబ్బెమ్మ ముగ్గులు, రథం ముగ్గులు మొదలగు మకర సంక్రాంతి పండుగను ప్రతిబింబించే రకరకాల రంగు వల్లులను చాలా అందంగా అలంకరించి, తీర్చిదిద్దారు. తదనంతరం కోలాటాలతో, గొబ్బెమ్మ పాటలతో ముందస్తు సంక్రాంతి వేడుకలను తీసుకొని వచ్చారు. ఇట్టి ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.



# జర్నలిస్టు నర్సింగ్ కు అండగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

## 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రకటించిన ఎమ్మెల్యే



**జగద్గిరిగుట్ట, జనవరి, 09, తెలంగాణ కానుక:** – జగద్గిరిగుట్ట డివిజన్ నివాసి, సీనియర్ పాత్రికేయులు నర్సింగ్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని స్థానిక పాత్రికేయులు, నాయకుల ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు గతంలో జగద్గిరిగుట్ట లోని విలేకరి నర్సింగ్ ఇంటికి వెళ్లి పరామర్శించి ఆదుకుంటామని, అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ ప్రకారం రూ. 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే ప్రకటించగా, శుక్రవారం జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కే.జగన్ మరియు బిఆర్ఎస్ డివిజన్ సీనియర్ నాయకులు....ఎమ్మెల్యే తరఫున నర్సింగ్ ను పరామర్శించి నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కారంలో నిత్యం బిజీగా ఉండే పాత్రికేయులు తమ ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ వహించాలని, జర్నలిస్టులను ఆదుకోవడానికి తాను, తమ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, పార్టీ నాయకులు బాబు గౌడ్, మల్లేష్, ఆజం, పాపిరెడ్డి, శశిధర్ ముదిరాజ్, బంద మహేందర్, మెట్ల శ్రీను, సయ్యద్ సాజిద్, ముంతాజ్ అలీ, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు, కుత్బుల్లాపూర్ నియోజక వర్గ అధ్యక్షులు దయాకర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సాయి బాబా, ఉపాధ్యక్షులు శ్రీధర్, నాయకులు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# వార్డు సభ్యులను సన్మానించిన కేఎల్ఆర్



**మహేశ్వరం, జనవరి, 09, తెలంగాణ కానుక:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని అమీర్పేట్ గ్రామంలో.. భారీ మెజార్టీతో గెలిచిన మైనార్టీ సోదరులు మహమ్మద్ రజియా బేగం, షఫీ జానీకి, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న లక్ష్మారెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో అమీర్పేట్ గ్రామం మైనార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవుల యాదయ్య తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కులు అందజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హనుమంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్, జనవరి, 09, తెలంగాణ కానుక:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో పలువురు పేద ప్రజలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ, చికిత్స ఖర్చులకు సరిపడా ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో వారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా, ఆయన వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం మంజూరు చేయించారు.

బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ మంజూరి పత్రాలు (చెక్కులు) అందజేశారుఎండి గౌస్ కి రూ. 50,000/అక్కినబోయిన మణెమ్మ కి రూ. 60,000/–గోడే ఆకాష్ కి, రూ. 60,000/– శనిగరం వరుణ్ కుమార్ కి , రూ. 33,500/డప్పు బాబు రావు కి , రూ. 52,500/– ఈ సందర్భంగా హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ,



ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని, అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేద ప్రజల సంక్షమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# హైదరాబాద్ మున్సిపల్ మేయర్ దళితులకు కేటాయించాలి : గంధం సుమన్ మాదిగ



**హైదరాబాద్, జనవరి, 09, తెలంగాణ కానుక:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అధికారులు మున్సిపల్ కమిషనర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలోని మున్సిపల్ ఎన్నికల్లో 30% చైర్మన్ పదవులు దళిత మహిళలకు పురుషులకు రిజర్వేషన్ స్థానాలు పెంచాలి తెలంగాణ రాష్ట్రంలో దళిత ప్రజలు పెరిగిన జనాభా అనుగుణంగా కార్పొరేటర్ మరియు కౌన్సిలర్లు దళితకు రిజర్వేషన్ వార్డులు స్థానాలు పెంచాలి కేటాయించాలని తెలంగాణ దళిత రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపకలు అధ్యక్షలు గంధం సుమన్ మాదిగ తెలంగాణ రాష్ట్రం ప్రధాన కార్యదర్శి బండారి ప్రభుదాస్ మాదిగ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఒక్కల కుమార్ మాదిగ జి శ్రీకాంత్ మాదిగ రాష్ట్ర నాయకులు యాదగిరి మాదిగ తదితరులు కోరారు.

# దుండిగల్ సర్కిల్ పరిధిలోని దుండిగల్ తండా-2 డంపింగ్ యార్డ్‌లో మరోసారి అగ్నిప్రమాదం



**కుత్బుల్లాపూర్, జనవరి, 09, తెలంగాణ కానుక:** దుండిగల్ సర్కిల్ పరిధిలోని దుండిగల్ తాండ డంపింగ్ యార్డ్ లో మరోసారి అగ్నిప్రమాదం చోటుచేసుకుంది చెత్తలో చెలరేగిన మంటల కారణంగా చుట్టుపక్కల ప్రాంతాలన్నీ దట్టమైన నల్లని పొగతో కమ్ముకుపోయాయి. ఈ పొగతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డంపింగ్ యార్డ్ నుంచి వెలువడుతున్న దుర్వాసనతో పాటు నల్లని పొగ కారణంగా శ్వాసకోశ సమస్యలు, కళ్ల మంటలు, తలనొప్పి వంటి అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు అనారోగ్యానికి గురవుతున్నారని స్థానికులు వాపోతున్నారు. రాత్రి వేళల్లో పొగ మరింతగా వ్యాపిస్తూ ఇళ్లలో ఉండలేని పరిస్థితి ఏర్పడిందని వారు చెబుతున్నారు. దుండిగల్ మున్సిపాలిటీ నుంచి సర్కిల్‌గా మారినప్పటికీ తమ తండా పరిస్థితిలో మాత్రం ఎలాంటి మార్పు లేదని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. “ఎన్నాళ్లు ఈ కాలుష్యంలోనే జీవించాలి?” అని ప్రశ్నిస్తూ, డంపింగ్ యార్డ్‌ను తొలగించి ప్రత్యామ్నాయ స్థలానికి తరలించాలని పలుమార్లు అధికారులకు విజ్ఞప్తి చేసినా ఇప్పటికీ శాశ్వత పరిష్కారం కనిపించడం లేదని మండిపడుతున్నారు. ప్రతిరోజూ ఇంతటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నా సంబంధిత అధికారులు, కమిషనర్ స్పందించకపోవడంపై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై వెంటనే అధికారులు స్పందించి డంపింగ్ యార్డ్‌లో మంటలను పూర్తిగా అదుపులోకి తేవడంతో పాటు, భవిష్యత్తులో ఇలాంటి అగ్నిప్రమాదాలు జరగకుండా శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. లేని పక్షంలో పెద్దఎత్తున ధర్నా, ఆందోళన చేపడతామని హెచ్చరిస్తున్నారు.

# ఫుడ్ ఫెస్ట్ ను ప్రారంభించిన దుండిగల్ పురపాలక తొలి చైర్ పర్సన్ శంభీపూర్ కృష్ణవేణి కృష్ణ



**కుత్బుల్లాపూర్, జనవరి, 09, తెలంగాణ కానుక:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ బౌరంపేట్ లోని స్కాలర్స్ స్కూల్ లో ఏర్పాటు చేసిన ఫుడ్ ఫెస్ట్ కార్యక్రమాని ప్రారంభించిన దుండిగల్ పురపాలక తోలి చైర్ పర్సన్ శంభీపూర్ కృష్ణవేణి కృష్ణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆహార ఉత్సవాలు సంస్కృతి, సమాజం మరియు వంటకాల ఆనందాల యొక్క ఉత్సాహభరితమైన వేడుక, వీధి భోజనాల నుండి రుచికరమైన వంటకాల వరకు విభిన్న రుచుల ద్వారా రుచికరమైన ప్రయాణాన్ని అందిస్తాయి, భాగస్వామ్య అభిరుచులు, సంగీతం మరియు ఆనందకరమైన అనుభవాల ద్వారా సంబంధాలను పెంపొందిస్తాయి, తద్వారా భోజన ప్రియులు ప్రత్యేకమైన సంప్రదాయాలను ఆస్వాదించడానికి మరియు శాశ్వత జ్ఞాపకాలను సృష్టించడానికి వీలు కల్పిస్తాయిని తెలిపారు.. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ పల్పనూరి మౌనిక విష్ణు వర్ధన్, స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీశైలం మరియు సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రెయిన్ అన్యూరిజం స్టెంటింగ్ తో ఖమ్మం వాసి ప్రాణాలను కాపాడాం

## ఖమ్మం ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన హైదరాబాద్ మలక్ పేట యశోద హాస్పిటల్ వైద్య బృందం



**ఖమ్మం, జనవరి, 09, తెలంగాణ కానుక:** ఖమ్మం జిల్లాకు చెందిన ఒక మహిళ మెదడు సమస్యతో బాధపడుతూ ఉండగా ఆమె కుటుంబ సభ్యులు తమ మలక్ పేట లోని యశోద హాస్పిటల్ కు తీసుకురావడం జరిగిందని తక్షణమే స్పందించి బ్రెయిన్ అన్యురిజం. స్టెంటింగ్ ద్వారా ఆ మహిళ ప్రాణాలను కాపాడామని హైదరాబాద్ మలక్ పేట యశోద హాస్పిటల్ వైద్యులు డాక్టర్ భరత్ కుమార్ డాక్టర్ హరి కిషోర్ లు పేర్కొన్నారు. శుక్రవారం ఖమ్మం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు 2025 నవంబర్ 7వ తేదీన హాస్పిటల్ కు రావడం జరిగిందని వెంటనే ఎంఆర్ఐ పరీక్షలు నిర్వహించి ఆమె మెదడులో సిరిబ్రల్ అంజియొగ్రామ్ లో ఎడమవైపు సెగ్మెంట్లో చిన్న పరిమాణం విస్తృతమైన మెడ కలిగిన సాక్యులర్ అన్యూరిజం సమస్య ఉన్నట్లు నిర్ధారణ జరగగా వెంటనే ఆమె మెదడుకు శస్త్రచికిత్స నిర్వహించి ఆమె ప్రాణాలను కాపాడామని వారు పేర్కొన్నారు తమ హాస్పిటల్ లో ఆధునిక న్యూరో ఇంటర్వెన్షనల్ మౌలిక సదుపాయాలు న్యూరో ఇమేజింగ్ సాంకేతికత బృందాలు 24శ 7 అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు ఈ విలేకరుల సమావేశంలో వాసు కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఖమ్మం లో ఘనంగా లూయిస్ బ్రెయిలీ జన్మదిన వేడుకలు

## అంధులకు అండగా మేము ఉంటాం డా విజేత వేల్పుల జిల్లా సంక్షమ అధికారిణి



**ఖమ్మం, జనవరి, 09, తెలంగాణ కానుక:** 217 వ లూయిస్ బ్రెయిలీ జన్మ దినోత్సవము సందర్భంగా స్థానిక 23వ డివిజన్ పార్కు నందు డాక్టర్ వేల్పుల విజేత జిల్లా సంక్షమ అధికారి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో అన్ని శాఖలకు సంబంధించిన ఖాళీలు సేకరించి అంధులకు కేటాయించిన బ్యాక్ లాగ్ ఉద్యోగాలను భర్తీ చేస్తామని గత రెండు సంవత్సరాల నుండి అంధులకు ల్యాప్ టాప్ లు మంజూరు కావడం లేదని వాటిని ఉన్నతాధికారులతో మాట్లాడి త్వరలోనే జిల్లాకు తెప్పించి పంపిణీ చేస్తామని మరియు అంద విద్యార్థుల కోసం ఖమ్మంలో అంధుల పాఠశాల త్వరలోనే జిల్లా మంత్రి ప్రత్యేక చొరవతో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రారంభిస్తామని తెలియజేసినారు ఇట్టి కార్యక్రమమునకు 23వ డివిజన్ కార్పొరేటర్ మక్బూల్ ముఖ్య అతిథిగా విచ్చేశారు వారు ప్రసంగిస్తూ ఖమ్మం జిల్లాలో ఎక్కడా లేని లూయిస్ బ్రెయిలీ విగ్రహము తన డివిజన్లో ఉండటము తనకు గొప్ప వరమని తెలియజేసినారు ఈ సందర్భంగా జిల్లా సంక్షమ అధికారి అంధ విద్యార్థులకు జిప్ ఫైల్ ప్యాడ్స్ మరియు అందుల చేతి కర్రలు అందజేసినారు ఈ కార్యక్రమంలో లూయిస్ బ్రెయిలీ విగ్రహానికి దండలు వేసి ఘనంగా సత్కరించినారు దాదాపు 50 మంది అందులు పాల్గొన్నారు వారికి భోజన సౌకర్యాలు కల్పించారు ఈ కార్యక్రమం లో అర్బన్ సిడిపిఓ వీరభద్రమ్మ జిల్లా అంధుల ప్రెసిడెంట్ వీరబాబు కార్యదర్శి ధర్మసాయి అంధ ఉద్యోగుల జిల్లా ప్రెసిడెంట్ శ్రీనివాసు సంక్షమ కార్యాలయ సిబ్బంది బిందు ప్రసాద్ వేణుగోపాల్ చారి అశోక్ తదితరులు పాల్గొన్నారు

# అవంతిలో సంక్రాంతి సంబరాలు



**హైదరాబాద్, జనవరి, 09, తెలంగాణ కానుక:** తెలుగువారికి అత్యంత ప్రీతిపాత్రమైన సంక్రాంతి సంబరాలు పండుగకు ముందే ప్రారంభమయ్యాయి. భారతీయ సంస్కృతీ సంప్రదాయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు విద్యాసంస్థల నిర్వాహకులు కళాశాలల్లో సంక్రాంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం బర్కత్పురలోని అవంతి కళాశాలలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. సంప్రదాయ దుస్తుల్లో చూడముచ్చటగా ఉన్న విద్యార్థులు.. అంద మైన రంగవల్లులు, భోగి మంటలు, పొంగలి తయారు, డూడూ బసవన్నల కోలాహలంతో ఆద్యంతం ఆకట్టుకున్నాయి. సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సంక్రాంతి పండగ మనకు ఎంతో ప్రధానమైందని అవంతి విద్యా సంస్థల చైర్మన్, మాజీ మంత్రి ఎం.శ్రీనివాస్ రావు పేర్కొన్నారు. దేశ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని చెప్పారు. విద్యార్థులు, యువతకు దేశ సంస్కృతిపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. విశేష ఆచార సంస్కృతులు నెలకొన్న దేశంలో జన్మించినందుకు ప్రతి ఒక్కరూ ఎంతో గర్వపడాలనిచెప్పారు. విద్యార్థులకు సంక్రాంతి పండుగ విశిష్టతను చాటేందుకు సంబరాలను ఘనంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. మన పండగల వెనుక ఉండే రహస్యాలు తెలుసుకునేందుకు అందరూ ప్రయత్నించాలన్నారు. భవిష్యత్ తరాలకు మన పండుగల విశిష్టతను తెలియజేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. విదేశీయులు సైతం అనుసరిస్తున్న మన దేశ సంప్రదాయాలను కాపాడుకోవాలని సూచించారు. ఈసందర్భంగా వివిధ విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఆయన బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఓయు కామర్స్ విభాగం హెచ్డి ప్రొఫెసర్ ప్యాట్రిక్స్, బ్రహ్మకుమారీస్ డాక్టర్ శ్రీలత, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ జయప్రద, ప్రొఫెసర్ రాకేష్, సాయి రామ్ తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ ను కలిసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, జనవరి, 09, తెలంగాణ కానుక:** మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శుక్రవారం కుత్బుల్లాపూర్ కమిషనర్ సందీప్ కుమార్ ఝా ని కలిశారు. నియోజకవర్గంలోని అన్ని డివిజన్లకు సంబంధించిన ముఖ్య నాయకులతో కలిసి కమిషనర్ కు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సమస్యలను వివరించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 24డివిజన్లకు సంబంధించిన పలు కాలనీలలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించారు. వినతి పత్రం అందజేసి.. వాటి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా పెండింగ్ లో ఉన్న రోడ్డు వర్క్స్, కమ్యూనిటీ హాల్లు,పార్కుల అభివృద్ధి, మహిళా భవనాలు, కాంపౌండ్ వాల్స్, వీధి లైట్లు, డ్రైనేజి సీసి కెమెరాలు త్వరతగతిన పూర్తి చేయాలని కమిషనర్ ను కోరారు.

సానుకూలంగా స్పందించిన కమిషనర్ గారు వెంటనే వాటిని మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ గారు మాట్లాడుతూ జిహెచ్ఎంసి పునర్విభజనలో భాగంగా పాలనా సౌలభ్యం కోసం కుత్బుల్లాపూర్ జోన్ ఏర్పాటు చేసి, 24డివిజన్లను ఏర్పాటు చేసిన సీఎం రేవంత్ రెడ్డిగారికి కృతజ్ఞతలు తెలిపారు. గత 10ఏళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రస్తుత ఎమ్మెల్యే వివేక్ పూర్తిగా నియోజకవర్గాన్ని నిర్లక్ష్యం చేశారాని విమర్శించారు.

# సమ్మక్క సారలమ్మ గద్దెలను దర్శించుకున్న సింగిల్ విండో మాజీ చైర్మన్





**బయ్యారం, జనవరి, 09, తెలంగాణ కానుక:** బయ్యారం మండలం జగ్గుతండా గ్రామానికి చెందిన ధరంసోత్ ఉషా రమేష్ దంపతులు సమ్మక్క సారక్క దేవతలను పూజిస్తూ గద్దెలను నిర్మించుకున్నారు. ఈ సందర్భంగా బయ్యారం సింగిల్ విండో మాజీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బిజ్జ వెంకటేశ్వర్లు, సిపిఎం నాయకులు అంగిరేకుల నాగేశ్వరరావు శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దెలను దర్శించుకున్నారు. అనంతరం ఆ దంపతులు మూల మధుకర్ రెడ్డి, బిజ్జ వెంకటేశ్వర్లు,అంగిరేకుల నాగేశ్వరరావు,సొసైటీ మాజీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి, భద్రాద్రి కొత్త గూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన కార్యదర్శి తమ్మిశెట్టి వెంకటపతిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బోడ రమేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# జనవరి 18న ఖమ్మంలో జరిగే సిపిఐ శతాబ్ది సభ జయప్రదానికై పోస్టర్ల ఆవిష్కరణ

## సిపిఐ బయ్యరం మండల కార్యదర్శి సారిక శ్రీనివాస




**బయ్యారం, జనవరి, 09, తెలంగాణ కానుక:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల ఉత్సవాల సందర్భంగా ఖమ్మం పట్టణ కేంద్రంలో జనవరి 18న 5 లక్షల మందితో జరిగే భారీ బహిరంగ సభకు వేలాదిగా కదలి రావాలని నేడు బయ్యారం మండల కేంద్రంలో బహిరంగ సభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి సారిక శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలో నాడు స్వాతంత్రోద్యమం నుండి నేటి వరకు ప్రజల కోసం ఉద్యమించిన ఏకైక పార్టీ సిపిఐ 100 సంవత్సరాలు ఉత్సవాలు జరుపుకోవడం గర్వకారణమని, ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు వేలాదిగా ఈ ప్రాంతం నుంచి కదలి రావాలని పిలుపునిచ్చారు. దేశంలో ఫాసిస్టు బీజేపీ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. భారతదేశంలో విభజించి పాలించే బిజెపిని ఓడించాలన్నారు. కమ్యూనిస్టులు ఎక్కడున్నారు అనే వారికి ఖమ్మం లో జరిగే భారీ బహిరంగ సభ ద్వారా ఈ పాలకులకు బుద్ధి చెబుతామన్నారు. 40 దేశాల నుండి ప్రతినిధులు హాజరవుతున్నారని దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి సిపిఐ ప్రతినిధులు శ్రేయులు వేలాదిగా తరలివస్తున్న ఈ బహిరంగ సభను జయప్రదం చేయాలన్నారు. ఎర్ర చొక్కాలు ఎర్ర చీరలు ధరించి ఖమ్మంలో కదం తొక్క పోతున్నామని హలో కామ్రేడ్ ఛలో ఖమ్మం పేరుతో వేలాదిగా కదలి వచ్చి బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో నాందెడ్ల పద్మ,గంగరబోయిన రాజు,రైతు సంఘం మండల అద్యక్షడు మందనపు రాజు, మాజి మండల కార్యదర్శి ములుపూరి లక్ష్మ, నారాయణ, ఏఐవైఎఫ్ మండల కార్రదర్శి రవి, సారయ్య, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎంపిడిఓ -ప్రత్యేక అధికారి శ్రీనివాస్ రావు







**బయ్యారం, జనవరి, 09, తెలంగాణ కానుక:** బయ్యారం మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత బాలుర,బాలికల పాఠశాలల్లో అలాగే కస్తూరిబా గాంధీ పాఠశాలలో రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ బయ్యారం ఎంపీడీవో దీపిక, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ రావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొలిపాక శ్రీనివాస్ మాట్లాడుతూ పండిత ఉపాధ్యాయులకు ఎలాంటి కష్టంలోనైనా వెన్నుదన్నుగా ఉండేది ఏకైక సంఘం రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ అని గుర్తు చేశారు. ప్రభుత్వం డిఏ లను మంజూరు చేయాలని,పిఆర్సి అమలుకు ప్రభుత్వం చర్య తీసుకోవాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో పీజీ హెచ్ఎం లక్ష్మణరావు,రవీందర్ హాథిరామ్ వనజ, గాయత్రి, సునీత, అరుణ, సుజాత వివిధ సంఘాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మెంటెం రామారావు కు మాజీ ఎంపీ నామ పరామర్శ



**ఖమ్మం, జనవరి, 09, తెలంగాణ కానుక:** రఘునాథపాలెం మండలం, చింతగుర్తి గ్రామం మాజీ సర్పంచ్, దిశా కమిటీ మాజీ సభ్యుడు మెంటెం రామారావు మాతృమూర్తి శకుంతల గురువారం సాయంత్రం మృతి చెందారు ఇట్టి విషయం తెలిసిన బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు రామారావు ను ఫోన్ లో పరామర్శించి తన ప్రగాఢ సంతాపం తెలిపారు ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని వారి మాతృ మూర్తి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు

# సైబర్ నేరగాళ్ల బాధితులకు అండ

**మొదటిపేజీ తరువాత :** ప్రత్యేక విభాగాన్ని సజ్జనార్ ప్రారంభించారు. అనంతరంసీపీ సజ్జనార్ మాట్లాడుతూ.. సైబర్ నేరగాళ్లకు చిక్కిన బాధితులకు ఈ సెల్ ఎంతో సహాయంగా ఉంటుందన్నారు. దేశంలోనే తొలిసారిగా హైదరాబాద్‌లో సైబర్ క్రైమ్‌పై హెల్ప్ డెస్క్ ఏర్పాటైందని వివరించారు. సైబర్ క్రైమ్‌ల్లో బాధితుల సంఖ్య పెరుగుతోందంటూ ఆందోళన వ్యక్తం చేశారు. సైబర్ క్రైమ్‌కు గురైన వెంటనే 1930కి ఫోన్ చేయాలని బాధితులకు సూచించారు. సైబర్ దాడికి గురైతే మ్యూల్ ఖాతాలకు నగదు బదిలీ అయి.. విత్ డ్రా చేస్తారన్నారు. ఈ నేపథ్యంలో సైబర్ క్రైమ్‌కు గురైన వెంటనే గో÷-డలెన్ అవర్‌ను వినియోగించుకోవాలంటూ బాధితులకు ఆయన కీలక సూచన చేశారు. నేరం జరిగిన గంట లోపు ఫిర్యాదు చేస్తే నగదు ఫ్రీజ్ అవుతుందన్నారు. సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930కి ఫోన్ చేసి.. ఫిర్యాదు చేస్తే సరిపోదన్నారు. అనంతరం స్థానిక పోలీసులకు సైతం ఫిర్యాదు చేయాల్సి ఉందని చెప్పారు. కానీ చాలా మందికి ఎక్కడ ఫిర్యాదు చేయాలో తెలియడం లేదన్నారు. నూతన విధానం ద్వారా బాధితులు తమ ఫిర్యాదును పోస్ట్ ద్వారా లేదా పోలీస్ స్టేషన్లలో ఏర్పాటు చేసిన డ్రాప్ బాక్స్ ద్వారా పంపవచ్చన్నారు. సైబర్ మిత్ర సెల్‌లోని పోలీసులు.. బాధితులకు ఫోన్ చేసి ఫిర్యాదు ఎలా రాయాలి? ఏయే సెక్షన్లు వర్తిస్తాయనే విషయాలపై అవగాహన కల్పిస్తారు. ఇంటి నుంచే ఎఫ్ఐఆర్ పొందే సౌకర్యాన్ని కల్పించడం ద్వారా 100 శాతం కేసుల నమోదును లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. ట్రయిల్‌లో భాగంగా 86 మందికి ఫోన్ చేశామని.. వారి నుంచి మంచి స్పందన వచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు. ఆన్‌లైన్ సైబర్ నేరానికి గురికాకుండా జాగ్రత్తగా ఉండాలంటూ ప్రజలకు స్పష్టం చేశారు. సైబర్ నేరాలపై తరచూ ప్రజలకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారంటూ హైదరాబాద్ పోలీసులను నగర సీపీ సజ్జనార్ ప్రశంసించారు.

# నేడు కొత్తపేట సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ అంతరాయం



**బయ్యారం, జనవరి, 09, తెలంగాణ కానుక:** మండలంలోని కొత్తపేట సబ్ స్టేషన్ పరిధిలో గ్రామాలకు నేడు రెండో శనివారం సందర్భంగా సబ్ స్టేషన్ మారమ్మత్తుల కొరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ సుమన్ శుక్రవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. విద్యుత్ తీగెల మరామత్తులు,నూతన పోల్స్ వేయడం తదిరత పనుల నేపథ్యంలో విద్యుత్ కు అంతరాయం ఏర్పడనుందని దీనికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

# షేక్.బిక్కమ్ కుటుంబాన్ని పరామర్శించిన బయ్యారం సర్పంచ్



**బయ్యారం, జనవరి, 09, తెలంగాణ కానుక:** బయ్యారం గ్రామ పంచాయతీ ముస్తాఫనగర్ కి చెందిన వ్యాయామ ఉపాధ్యాయుడు షేక్.బిక్కమ్ ఇటీవల ఖమ్మంలో మృతి చెందారు. శుక్రవారం బిక్కమ్ దశదిన కర్మలలో భాగంగా బయ్యారం సర్పంచ్ గుగులోత్ శాంతి కిషన్ నాయక్ పాల్గొని వారి చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అదేవిధంగా ముస్తాఫానగర్ కు చెందిన ఎస్కే.బాషా నానమ్మ ఇటీవలే హార్ట్ స్ట్రోక్ తో చనిపోయిన సందర్భంగా వారి దశ దిన కర్మలలో పాల్గొని వారి చిత్రపటాలకి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బానోత్ రామునాయక్, ప్రమోద్ రెడ్డి,రవీందర్, కాశిరామ్, కమల్,తుపాకుల సతీష్, బాషా తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జాయింట్ కలెక్టర్



**బయ్యారం, జనవరి, 09, తెలంగాణ కానుక:** బయ్యారం మండల కేంద్రంలో సోసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మహబూబాబాద్ జిల్లా జాయింట్ కలెక్టర్ కె.అనిల్ కుమార్(రెవెన్యూ)ఆకస్మిక తనిఖీ చేశారు. 17 శాతం తేమతో,తాలు,తరుగు లేకుండా,నాణ్యత ప్రమాణాలు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, జాప్యం చేయొద్దని, మంచు కురుస్తున్నందున ధాన్యశీ మీద పట్టాలు కప్పి ఉంచాలని, ఎప్పటికప్పుడు తేమ శాతం పరిశీలిస్తూ రైతులకు మేలు కలిగేలా ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను కొనుగోలు కేంద్రం నిర్వహకులతో అడిగి తెలుసుకున్నారు. రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగారు. ధాన్యం కొనుగోలు విషయంలో తమకు ఎలాంటి ఇబ్బంది లేదని రైతులు చెప్పారు. ఈ కార్యక్రమంలో సోసైటీ సిబ్బంది,జీపీఓ లు రైతులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సంక్షమమే పీఆర్టీయు టీఎస్ ధ్యేయం



**పెబ్బేరు, జనవరి, 09, తెలంగాణ కానుక:** పెబ్బేరు పట్టణంలో స్థానిక ఎం ఆర్ సి భవనం నందు పి ఆర్ టి యు టి ఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ స్థానిక ఎంఈఓ ఎస్ జయరాములు గారి చేతుల మీదుగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి పి ఆర్ టి యు టి ఎస్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చిన్నరాములు, దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షమమే పి ఆర్ టి యు టీఎస్ ధ్యేయం అని, ఉపాధ్యాయ సంక్షమం కోసం కృషి చేస్తున్న ఏకైక సంఘం పిఆర్టియు టి ఎస్ అని, త్వరలోనే ఉపాధ్యాయులకు మంచి పిఆర్సి ఇప్పించేందుకు కృషి చేస్తుందని, వేసవి సెలవుల్లో ఉపాధ్యాయులకు బదిలీలతో కూడిన పదోన్నతులు చేపడుతుందని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో పెబ్బేరు కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఏ విష్ణువర్ధన్ రావు , పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి నరసింహ గౌడ్ ,రాష్ట్ర ఉపాధ్యక్షులు అశోకవర్ధన్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి దయానంద గారు,మహిళా కార్యదర్శి శర్మిష్టా దేవి, క్రియాటివిటీఎస్ పెబ్బేరు మండల అసోసియేట్ అధ్యక్షులు బి రవికుమార్, పిఆర్టియు టీఎస్ ప్రాథమిక సభ్యులు ఇంద్ర రావు, నాగిరెడ్డి భాస్కర్ రెడ్డి, హరికుమార్, రాధా రాణి,సుమిత్ర,భారతి,వరలక్ష్మ, భాగ్య చంద్రిక, శాంతాబాయి, సుమతి, పావని, సంధ్య, తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇల్లుకి భూమిపూజ చేసిన కాకి ఈశ్వర్ ముదిరాజ్



**మహేశ్వరం, జనవరి, 09, తెలంగాణ కానుక:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో.. ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ కార్యక్రమం లో పాల్గొని కాకిశ్వర్ మాట్లాడుతూ.. నియోజకవర్గం లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందజేస్తామని తెలియజేస్తూ పేదవాడి కళ నెరవేరాలంటే.. అది ఇందిరమ్మ రాజ్యంలోనే సాధ్యమవుతుందని తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో మహేశ్వరం ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్వర్ణగంటి సుభాష్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బంగారిగల్ల లాజర్ మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ మొహమ్మద్ ఇర్షాద్. మహేశ్వరం గ్రామపంచాయతీ ఒకటవ వార్డు మెంబర్ బేబీ మక్కాజి. గ్రామ పెద్దలు గదగుడి బిక్షపతి. గద గూటి శ్రీరాములు. గదగుటి మహేందర్. సోషల్ మీడియా వారియర్స్ నడికుడ రాకేష్. దిద్దల గణేష్. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు గదగూటి లావణ్య రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నందుపల్లి గ్రామంలో ప్రతినెల 2వ శుక్రవారం గ్రామ సందర్శన



**మహేశ్వరం, జనవరి, 09, తెలంగాణ కానుక:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండలం కేంద్రంలోని నందిపల్లి గ్రామంలో.. గ్రామ సర్పంచ్ దేశపగ నరసింహ మాట్లాడుతూ.. నందు పల్లి గ్రామపంచాయతీలో ప్రతినెల రెండవ శుక్రవారం రోజు గ్రామ సందర్శన అనే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో.. గ్రామ ప్రజల దగ్గరికి వెళ్లి ఇంటింటికి సమస్యలు అడిగి తెలుసుకోవడం వలన గ్రామ అభివృద్ధి జరుగుతుందని తెలియజేశారు. ప్రతి ఇంట్లో నీళ్లు వస్తున్నాయా లేదా. మరియు డ్రైనేజీలు, కరెంటు సమస్యలు, మొదలగు వివిధ సమస్యలపై తెలుసుకోవడం జరుగుతుందని తెలియజేశారు అదే విధంగా ఉండాలని తెలియజేస్తూ.. పారిశుద్ధ కార్యక్రమం తడి చెత్త పొడి చెత్త నిర్వహణపై అవగాహన అందిస్తామని గ్రామంలో ఎలాంటి సమస్యలు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో... గ్రామ ఉపసర్పంచ్ షేక్ ఎజాస్, వార్డు సభ్యులు దేశపగ లింగీ సంతు, హసీన, రంగుల యాదమ్మ, కల్వకోల్ మహేందర్, దేశపగ రమేష్, ఆకన్ పల్లి శ్రావణి, కర్రె సునీత, పంచాయతీ కార్యదర్శి జానయ్య, పంచాయతీ ఉప కార్యదర్శి హేమలత, అంగన్వాడి టీచర్స్, స్కూల్ టీచర్స్, గ్రామ పంచాయతీ సిబ్బంది, మరియు ఈ యొక్క కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యం





**బయ్యారం, జనవరి, 09, తెలంగాణ కానుక:** ఇందిరమ్మ రాజ్యంలో సామాన్యులకు సంక్షమ పథకాలు అందుతున్నాయి.బీ ఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు పెబ్బేరు మున్సిపాలిటీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివసేనరెడ్డిలు నాటి నుంచి నేటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, నేడు ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్క నిరుపేదకు సంక్షమ పథకాల లబ్ధి చేకూరుతుందని వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పెబ్బేరు పట్టణంలోని ఎస్ ఎల్ వి గార్డెన్స్ లో నిర్వహించిన మున్సిపాలిటీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి డిసిసి అధ్యక్షులు శివసేన రెడ్డి తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న మున్సిపాలిటీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పెబ్బేరు పట్టణంలోని 12 వార్డులకు సంబంధించిన నాయకులు కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ విజయభావుటను ఎగురవేయాలని వారు సూచించారు. చిన్న చిన్న మనస్పర్ధలతో ఎవరికివారు ముందుకెళ్తే నష్టపోతామని ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని వారు సూచించారు. పొరపాటున ఎవరైనా గెలిస్తే వారు కుర్చీలో కూర్చొని ఉన్నప్పుడు మనం కిటికీలోంచి చూడాల్సిన పరిస్థితి వస్తుందని దానిని దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలన్నారు.. పెబ్బేరు మండలం ఆసియా ఖండంలోనే పేరెన్నిక మండలమని కోట్ల రూపాయల ఆదాయం వచ్చే సంత ఉందని అలాంటి సంతను కబ్జా చేసేందుకు ప్రయత్నించిన కొందరి ప్రయత్నాలను తిప్పుకొట్టి త్వరలోనే తిప్పికొట్టి కోట్ల రూపాయ విలువచేసే సంతా భూమిని కాపాడుకుందామని వారు అన్నారు. రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో పెబ్బేరు మునిసిపాలిటీలోని 12 వార్డులకు 12 వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే విజయకేతనం ఎగురవేశాల అందరు కలిసికట్టుగా పని చేయాలని వారు సూచించారు. కార్యక్రమంలో పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి, ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి , ధనలక్ష్మ, పెబ్బేరు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వెంకట్రాములుయాదవ్, దయాకర్ రెడ్డి, రాజశేఖర్, సురేందర్ గౌడ్, రంజిత్ కుమార్, సత్యం, పెబ్బేరు మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ పటిష్టత కోసం ఐక్యతగా పనిచేద్దాం

- అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలు మున్సిపాలిటీ ఎన్నికల్లో రావాలి
- కాంగ్రెస్ పార్టీ సంక్షమ పథకాలు వివరించడమే కాంగ్రెస్ కార్యకర్తల అజెండా
- జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర స్పోర్ట్స్ అథరిటీ చైర్మన్ శివసేన రెడ్డి



**బయ్యారం, జనవరి, 09, తెలంగాణ కానుక:** కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం ఐక్యతగా పని చేద్దామని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివసేన రెడ్డి అన్నారు. శుక్రవారం పెబ్బేర్ మండల కేంద్రంలో ఎస్ఎల్వి ఫంక్షన్ హాల్లో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని శివసేన రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ సంక్షమ పథకాలే ప్రజలకు ఇంటింటికి వెళ్లి వివరించాలన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు సంక్షమలు గురించి వివరించడంలో కార్యకర్తల అజెండాని అన్నారు. నిబద్ధతతో పని చేసిన ప్రతి కార్యకర్తను అక్కున చేర్చుకుని గౌరవప్రదమైన పదవుల్లో వారికి ప్రాధాన్యత ఇస్తామన్నారు. అసెంబ్లీలో ఏ విధంగా ఫలితాలు వచ్చాయో.. అదేవిధంగా మున్సిపల్ ఎన్నికల్లో ఫలితాలు రావాలని ఆకాంక్షంచారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ నాయకులు అక్కి శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమోదిని రెడ్డి, వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షుడు వెంకట్ రాములు, సింగిల్ విండో చైర్మన్ కోదండరామిరెడ్డి , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంధం రాజు, వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మహిళ కాంగ్రెస్ నాయకురాలు ధనలక్ష్మ,మాజీ కౌన్సిలర్ బ్రహ్మచారి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెబ్బేరు మున్సిపాలిటీపై బీజేపీ జెండా ఎగరవేస్తాం

- నిధుల విడుదలలో చెలిమిల్లకు తీవ్ర అన్యాయం
- బిజెపితోనే అభివృద్ధి సాధ్యం
- బిజెపి నిధులతోనే గ్రామ, పట్టణ అభివృద్ధి.
- పెబ్బేర్ ప్రతి వార్డులో సమస్యలు.
- బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ లకు ప్రజలు బుద్ధి చెప్తారు.



**పెబ్బేరు, జనవరి, 09, తెలంగాణ కానుక:** ప్రోసిడింగ్లకే పరిమితమైన నిధులు బిజెపి బలోపేతంగా ఉన్న వార్డ్ లో నిధులు ఇవ్వనివ్వని కాంగ్రెస్ చోటా నాయకులు. పెబ్బేరు ప్రజలపై ఎమ్మెల్యే పక్షపాతం చూపిస్తున్నాడు.

ప్రెస్ క్లబ్ కార్యాలయంలో బీజేపీ ప్రెస్ మీట్..... రానున్న మున్సిపల్ ఎన్నికల్లో అన్ని వార్డులు గెలిచి పెబ్బేరు మున్సిపాలిటీపై బీజేపీ జెండా ఎగురవేస్తాం అని పెబ్బేరు పట్టణ బీజేపీ నాయకులు అన్నారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్లో పట్టణ అధ్యక్షుడు కావలి క్రాంతి కుమార్ నాయుడు అధ్యక్షతన నిర్వహించిన ప్రెస్ మీట్లో వారు మాట్లాడారు. పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో గత కొద్ది రోజులుగా బీజేపీ టౌన్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని వివిధ వార్డుల్లో ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్నామని, వారి సమస్యలను పునరావృతం కాకుండా ఉండేందుకు ప్రజలకు అవగాహన కల్పిస్తూ.. బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని వారిలో సామాజిక స్పృహను నింపుతున్నరామని అన్నారు. బి.ఆర్.ఎస్, కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్లు ఉన్న వార్డుల్లో వారు సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదని మండిపడ్డారు. మంచినీరు, డ్రైనేజీ సమస్యలే ప్రధానంగా పెల్లబికుతున్నా యని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను తామే ఇస్తున్నామని అధికార, ప్రతిపక్ష పార్టీలు గొప్పలు చెప్పుకున్నారు తప్ప.. నిధులను సక్రమ మార్గంలో ఖర్చు పెట్టలేదని గుర్తు చేశారు. పెబ్బేర్ లో ఉన్న కొన్ని వార్డుల్లో బీజేపీ బలంగా ఉందని.. కాంగ్రెస్ పార్టీ నాయకులు నిధులు రాకుండా అడ్డుపడుతున్నారని ఆరోపించారు. వారు ఇచ్చే నిధులు కూడా పేపర్లకే పరిమితం అవుతున్నాయని.. ఎక్కడ కూడా పనులు పూర్తి స్థాయిలో చేయలేదని, ప్రధానమైన వనపర్తి రోడ్డు పనుల్లో కూడా చాలా అవకతవకలు ఉన్నాయని ఫైర్ అయ్యారు. పెబ్బేరు మున్సిపాలిటీలో చెలిమిల్లను కలిపి అభివృద్ధికి నోచుకోకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ఎమ్మెల్యే మేఘా రెడ్డి విడుదల చేయించిన నిధుల్లో చెలిమిల్ల గ్రామానికి తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఎవరైనా చనిపోతే పూడ్చేందుకు శ్మశాన వాటిక లేక అంతిమ యాత్రకు ప్రజలు కష్టాలపాలవుతున్నారని అన్నారు. పెబ్బేరు పట్టణంలోని అన్ని ఆలయాల అభివృద్ధి పనులకు పుట్టినరోజు కానుకలుగా ఎస్డీఎఫ్ నిధుల నుంచి నిధులు ఇచ్చిన ఎమ్మెల్యేకు, చెలిమిల్ల కాంగ్రెస్ నాయకులకు చెలిమిల్ల గ్రామంలోని ఆలయాలకు, శ్మశానవాటికకు నిధులు ఇవ్వాలని గుర్తుకులేదా అని ప్రశనించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హేమా రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు రంగా గౌడ్, నాయకులు కంచ ఆంజనేయులు, రామకృష్ణ, శ్రీకాంత్, శివనారాయణ, సర్వశ్వర్, రఘు, రవితేజ, శివ, తదితరులు పాల్గొన్నారు.

# 18న ఖమ్మంలో జరగబోయే సిపిఐ బహిరంగ సభ విజయవంతం చేయండి

## పాలమాకుల జంగయ్య సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి

**మహేశ్వరం, జనవరి, 09, తెలంగాణ కానుక:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మండల కేంద్రంలో పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ.,జనవరి 18న ఖమ్మంలో జరగబోయే సిపిఐ 100 సంవత్సరాల ఉత్సవాల బహిరంగ సభ లో పాల్గొని జయప్రదం చేయండి పాలమాకుల జంగయ్య సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల శతజయంతి ఉత్సవాల సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గంలో ప్రచార జాతను ప్రారంభించడానికి ముఖ్య అతిథులుగా పార్టీ జిల్లా జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య హాజరై పార్టీ ప్రచార జాతను జండా ఊపి ప్రారంభించి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా జనవరి 18 ఖమ్మంలో జరగబోయే బహిరంగ సభలో పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు సానుభూతిపరులు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ప్రచార జాత మహేశ్వరం కందుకూర్ బాలాపూర్ మండలాల్లో అన్ని గ్రామాలలో బస్తీలలో తిరిగి ప్రజలని కార్మికుల్ని చైతన్యం చేస్తూ ప్రచారం నిర్వహించాలని అన్నారు.



భారతదేశంలో సిపిఐ ఏర్పడిన తర్వాత రాజరిక వ్యవస్థలకు వ్యతిరేకంగా భూస్వామ్య పెత్తందారి విధానాలకు వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీది అని ఆయన అన్నారు. నాడు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కమ్యూనిస్టులు ప్రాణ త్యాగం చేసి నిజాం సంస్థానాన్ని ప్రజాస్వామ్య పరిపాలన కోసం అశువులు బాపిన వీరులు ఎందరో కమ్యూనిస్టులే అని ఆయన తెలిపారు బాంచను దొర నీ కాళ్ల మొక్కుతా అని పిలిచే కాలము నుండి తలెత్తుకొని తిరిగే కాలం వైపు సమాజం నడిచింది, అంటే అది కమ్యూనిస్టు పార్టీ పోరాటాల ఫలితమే అని ఆయన అన్నారు. జాతీయ ఉద్యమంలో సంపూర్ణ స్వాతంత్రం కోసం పోరాడిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని నాటినుండి నేటి వరకు దేశవ్యాప్తంగా జరిగిన కార్మిక వర్గ పోరాటాలకు ప్రజా పోరాటాలకు సిపిఐ పార్టీ నాయకత్వం నిర్వహించిందని అన్నారు. జనవరి 18న జరిగే ఖమ్మం బహిరంగ సభలో పార్టీ శ్రేణులు సానుభూతిపరులు కార్మిక నాయకులు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయగలరని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మహేశ్వరం నియోజకవర్గ కార్యదర్శి బి దత్తు నాయక్ జిల్లా నాయకులు పల్నాటి యాదయ్య, మహేశ్వర మండల కార్యదర్శి పి దేవేంద్ర గౌడ్ కందుకూరు మండల కార్యదర్శి కొమ్మ గళ్ళ రాజు, బ్రహ్మచారి రామచంద్రయ్య రమేష్ యాదగిరి శ్రీను రాణి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు



**సూర్యాపేట, జనవరి, 09, తెలంగాణ కానుక:** సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ఎస్సీ కాలనీ దొండపాడు ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం పేరెంట్స్ కు మహిళలకు కోలాటం కుర్చీ ఆట నిర్వహించడం జరిగింది ఇటువంటి కార్యక్రమాలు ప్రతి సంవత్సరము దసరా సెలవులు ముందు సంక్రాంతి సెలవులు ముందు ఘనంగా నిర్వహించి పిల్లల యొక్క అభివృద్ధిని పేరెంట్స్ కు తెలియజేయడం జరుగుతుంది ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడానికి మహిళలకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ వారికి ఆటల పోటీలు కూడా నిర్వహిస్తూ ఉంటుంటాం శుక్రవారం కుర్చీ ఆట కోలాటం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం వి శ్రీనివాస చారి ఉపాధ్యాయులు రాజేష్, వాలంటీర్ నరసింహారావు లక్ష్మ మరియు దొండపాడు సర్పంచ్ వెంకయ్య యాదవ్ ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి గారు 11వ వార్డ్ మెంబర్ నన్నెపంగు శేఖర్, 12వ వార్డు నెంబర్ సత్యవతి గార్లకు సన్మానం చేయడం జరిగినది వారి చేతుల మీదుగా కుర్చీ ఆటలో గెలుపొందిన మహిళలకు బహుమతులు చీరలు ఇప్పించడం జరుగుతుందన్నారు.

# మహేశ్వరానికి మరిన్ని పరిశ్రమలు: సీఎం రేవంత్

- ఫ్యాబ్ సిటీ, ఫ్యూచర్ సిటీకి వచ్చే పరిశ్రమల్లో కేఎల్ఆర్ కృషి
- రావిర్యాలలో సుజన్ మెడికర్ ప్రారంభోత్సవం.



**మహేశ్వరం, జనవరి, 09, తెలంగాణ కానుక:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం రావిర్యాలలో సుజన్ మెడికర్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.... మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధిపై కిచ్చెన్నగారి లక్ష్మరెడ్డిని ప్రసంశించారు. ఫ్యాబ్ సిటీ, ఫ్యూచర్ సిటీలో వచ్చే కంపెనీల కోసం కె ఎల్ ఆర్ తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని కొనియాడారు. స్థానికులకు ఉద్యోగ, ఉపాధి ఇచ్చే సంస్థలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరినట్లు సీఎం రేవంత్ తెలిపారు. పరిశ్రమలకు ప్రత్యేక పాలసీ తీసుకొచ్చే 3 ట్రిలియన్ డాలర్ల ఎకనామీని సృష్టిస్తామని ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. అంతకు ముందు సుజన్ మెడికర్ ప్రారంభోత్సవానికి వచ్చిన కేఎల్ఆర్ కు పట్నం మహేందర్ రెడ్డి కుటుంబసభ్యులు ప్రత్యేక ఆహ్వానం పలికారు. పేదలకు తక్కువ ధరకే నాణ్యమైన వైద్య పరికరాలు అందేలా యాజమాన్యం చర్యలు చేపట్టాలని సుజన్ కంపెనీ ప్రతినిధులను లక్ష్మరెడ్డి కోరారు. ప్రత్యేక పాలసీల ద్వారా ఉద్యోగ, ఉపాధి మార్గాలు పెంచాలని ఫ్యూచర్ సిటీ అధికార, ప్రతినిధులకు కిచ్చెన్న విజ్ఞప్తి చేశారు.

# డిజిపి శివధర్ రెడ్డికి హైకోర్టులో ఊరట

## నియాకంపై సవాల్ పిటిషన్ కొట్టివేత



**హైదరాబాద్, జనవరి, 09, తెలంగాణ కానుక:** తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. డీజీపీ నియామక ఉత్తర్వులను సస్పెండ్ చేయాలన్న పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా శివధర్‌రెడ్డిని డీజీపీగా నియమించారంటూ హైదరాబాద్‌కు చెందిన సామాజిక కార్యకర్త టి.మధన్‌గోపాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై ఈరోజు విచారణ జరిగింది. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయస్థానం డీజీపీ నియామక ఉత్తర్వులపై స్టే విధించడానికి నిరాకరించింది.రెగ్యులర్ ప్రాసెస్‌ను 4 వారాల్లో పూర్తిచేయాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. పూర్తిస్థాయి డీజీపీ నియామకం కోసం యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్రియను నాలుగు వారాల్లో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. యూపీఎస్సీకి పంపిన తర్వాత కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి సూచిస్తూ.. తదుపరి విచారణను హైకోర్టు ఫిబ్రవరి 5కు వాయిదా వేసింది.

# అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి ఇరుముడి పూజా మహోత్సవం

## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న శ్రీరాములు అందెల



**మహేశ్వరం, జనవరి, 09, తెలంగాణ కానుక:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం, గ్రేటర్ హైదరాబాద్ మీర్పేట్ సర్కిల్ పరిధిలోని జిల్లెలగూడ డివిజన్‌లో అయ్యప్ప స్వామి ఇరుముడి పూజా మహోత్సవం అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ఇంచార్జ్ అందెల శ్రీరాములు హాజరై అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ, అయ్యప్ప స్వామి కృపతో సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, ఐక్యత పెంపొందాలని ఆకాంక్షంచారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజలను ఒక్కటిగా కలిపి ధార్మిక విలువలను కాపాడుతాయని ఆయన తెలిపారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ పూజా మహోత్సవంలో బిజెపి అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి, తులసి ముఖేష్ ముదిరాజ్, మాజీ బిజెపి ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పెండ్యాల నరసింహ, బిజెపి నాయకులు తిరుపతి రెడ్డి, రవి నాయక్, సిద్ధల శ్రీనివాస్, బిజెపి అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, వీరకర్ణ రెడ్డి, జిల్లా బీజేవైఎం నాయకులు రాఘవేందర్ ముదిరాజ్, మనీష్ ముదిరాజ్, జెడి పవన్, అయ్యప్ప మాలధారులు, స్థానిక నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నటుడు నవదీప్‌కు హైకోర్టులో ఊరట

## డ్రగ్స్ కేసును కొట్టేసిన తెలంగాణా న్యాయస్థానం



**హైదరాబాద్, జనవరి, 09, తెలంగాణ కానుక:** టాలీవుడ్ యంగ్ హీరో నవదీప్‌నకు హైకోర్టులో భారీ ఉపశమనం కలిగింది. అతడిపై నమోదైన డ్రగ్స్ కేసును తెలంగాణా న్యాయస్థానం కొట్టివేసింది. నవదీప్ వద్ద డ్రగ్స్ ఉన్నట్టు ఎలాంటి ఆధారాలు లభించలేదనే ఆయన తరఫు న్యాయవాది వెంకట సిద్దార్థ్ వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం.. ఈ కేసును కొట్టివేస్తున్నట్టు పేర్కొంది. దీంతో ఈ యంగ్ హీరోకు పూర్తిస్థాయిలో ఉపశమనం లభించినట్లైంది. కొద్ది నెలల క్రితం.. హైదరాబాద్‌లో వెలుగులోకి వచ్చిన డ్రగ్స్ కేసులో హీరో నవదీప్ పేరు వినిపించడంతో ఆయన డ్రగ్స్ తీసుకున్నట్టు గతంలో వార్తలు వచ్చాయి. అందులో భాగంగా.. గుడిమల్కాపూర్‌లో నమోదైన కేసులో ఎఫ్ఐఆర్‌లో అతడి పేరు నమోదైంది. ఈ ఆరోపణలపై నవదీప్ ఘాటుగా స్పందించారు. తనకు, డ్రగ్స్‌కు ఎలాంటి సంబంధం లేదని అతను వాపోయాడు. ఈ నేపథ్యంలోనే తనను అరెస్ట్ చేయొద్దంటూ అతను గతంలో తెలంగాణా హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. అప్పట్లో ఈ పిటిషన్ను విచారించిన న్యాయస్థానం.. అరెస్ట్ చేయకూడదని ఆదేశాలు జారీ చేసింది. తాజాగా ఈ కేసుపై మరోసారి విచారణ చేపట్టింది న్యాయస్థానం. నవదీప్ పేరును కేవలం ఎఫ్ఐఆర్‌లోనే చేర్చారని.. అతను డ్రగ్స్ తీసుకున్నట్టు ఆధారాలేవీ లేవని స్పష్టం కావడంతో ఈ కేసును కొట్టివేసింది.

# ప్రశాంతంగా ముగిసిన ఉత్తర ద్వార దర్శనం

- దర్శనాలపై దాదాపు 93 శాతం భక్తులు సంతృప్తి
- స్వామివారిని దర్శించుకున్న భక్తుల సంఖ్య 7.83 లక్షలు
- శ్రీవారి హుండీ ఆదాయం రూ.41.14 కోట్లు రాక
- మీడియా సమావేశంలో టిటిడి ఛైర్మన్, ఇవోలు వెల్లడి



**తిరుమల, జనవరి, 09, తెలంగాణ కానుక:** వైకుంఠ ఏకాదశి సందర్భంగా డిసెంబర్ 30 నుండి జనవరి 8వ తేది వరకు నిర్వహించిన వైకుంఠ ద్వార దర్శనాలకు టీటీడీ చేసిన ఏర్పాట్లపై భక్తులు విశేష సంతృప్తి వ్యక్తం చేసినట్లు టీటీడీ ఛైర్మన్ బీ.ఆర్.నాయుడు తెలియజేశారు. వైకుంఠ ద్వార దర్శనాలు విజయవంతం కావడంతో ఆయన టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరిలతో కలిసి తిరుమలలోని అన్నమయ్య భవన్ లో శుక్రవారం ఉదయం మీడియా సమావేశం నిర్వహించారు. స్వామివారి దర్శనానికి విచ్చేసిన భక్తులందరూ కూడా టీటీడీ కల్పించిన సౌకర్యాలు అద్భుతంగా ఉన్నాయని ఆనందం వ్యక్తం చేశారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ఏఐ సహకారంతో ఎప్పటికప్పుడు భక్తుల రద్దీని పర్యవేక్షిస్తూ గతంలో ఎన్నడూ లేని విధంగా టోకెన్ లేని భక్తులకు కూడా వేగవంతంగా దర్శనం చేయించామని అన్నారు. వైకుంఠ ద్వార దర్శనాలపై దాదాపు 93 శాతం మంది భక్తులు సంతృప్తి చెందారని అన్నారు. ఈ పది రోజుల్లో స్వామివారిని దర్శించుకున్న భక్తుల సంఖ్య 7.83 లక్షలు అన్నారు. గత వైకుంఠ ద్వార దర్శనాల్లో 6.83 లక్షల మంది దర్శించుకోగా ఈ ఏడాది లక్ష మంది భక్తులకు అదనంగా దర్శనాలు జరిగాయన్నారు. జనవరి 2వ తేది శుక్రవారం రోజు అయినప్పటికీ రికార్డు స్థాయిలో 83 వేల మంది భక్తులకు దర్శనం కల్పించామని అన్నారు. జనవరి 3వ తేది శనివారం అత్యధికంగా దాదాపు 89 వేల మందికి దర్శనం జరిగిందన్నారు. అందుబాటులో ఉన్న 182 గంటల దర్శన సమయంలో 164 గంటల సమయం సామాన్య భక్తులకు కేటాయించడంతో సామాన్య భక్తుల్లో ఆనందం కలిగిందన్నారు. పది రోజుల్లో శ్రీవారి హుండీ ఆదాయం రూ.41.14 కోట్లుగా తెలిపారు. భక్తులకు విక్రయించిన శ్రీవారి లడ్డూల సంఖ్య 44 లక్షలు అన్నారు. గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది 10 లక్షల లడ్డూలు అదనంగా విక్రయం జరిగిందన్నారు.

Printed, Published and owned by Vakiti Ramesh, Printed Mani Raghava Printers #A-20, Vambay Colony, Hyderguda, Rajendra Nagar, Ranga Reddy Dist, Telangana. Published H.No.2-1-108/1, 2nd Floor, Upper pally, Rajendra Nagar, Ranga Reddy Dist.TG-48, Editor Vakiti Jyothi, Cell : 8008887362, RNI NO:TELTEL/2023/85625, Email-telanganakanukatelugudaily.com